ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

సోమవారం 2 జూన్ 2025

ఉష్ణోగ్రత (అంచనా) 2-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	39	28
తెనాలి	39	28
నరసరావుపేట	40	28
బాపట్ల	39	29
రెంటచింతల	40	28
చీరాల	39	29



రైల్వే ప్రాజెక్టులు.. రయ్‌రయ్

- గుంటూరు డివిజన్‌కు రూ.926.53 కోట్లు
- అమరావతి రాజధాని రైలుమార్గానికి నిధులు
- పనులను ముందుకు తీసుకెళ్లేలా నిధులు వచ్చాయంటున్న రైల్వేవర్గాలు

గుంటూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. మొత్తం ఐదు ప్రాజెక్టులకు రూ.926.53 కోట్ల మంజూరయ్యా యని తేలింది. నిధుల కేటాయింపుతో శరవేగంగా పనులు చేపట్టే అవకాశం ఉందని సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అమరావతి రాజధానికి నూతన రైలుమార్గాన్ని గత ఎన్‌డీఏ-1 ప్రభుత్వంలోనే కేటాయించింది. అయితే నిధుల కొరతతో దీనిని దాదాపుగా ఎనిమిదేళ్లకుపైగా అటకెక్కించారు. గత సంవత్సరం ఎన్‌డీఏ-3 ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులో కదలిక ప్రారంభమైంది. ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు అమ రావతి మీదగా రైలుమార్గం నిర్మాణానికి రూ.2047 కోట్లతో ప్రాజెక్టుని మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో తొలివిడతగా ఈ ఏడాది రూ.170.80 కోట్లు రైల్వేబోర్డు ఇచ్చింది. దీంతో త్వరితగతిన భూసేకరణని పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఆస్కారం ఏర్పడింది.

- గుంటూరు - బీబీనగర్ రూట్‌లో 100 శాతం పైగా సామర్థ్యంతో రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. 248 కిలోమీటర్ల పొడవునా రెండో రైలుమార్గాన్ని నిర్మించాల్సి ఉన్నది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2853.23 కోట్లు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వేబోర్డు రూ.452.36 కోట్లు కేటా యించింది.
- గుంటూరు రైల్వేస్టేషన్ యార్డు రీమోడలింగ్‌ని రూ.120 కోట్లతో రైల్వే శాఖ చేపట్టింది. దీనికి కూడా రైల్వేబోర్డు ప్రాధాన్యం కల్పిస్తూ ఈ ఏడాది రూ.71.63 కోట్ల నిధులను విడుదల చేసింది.
- నడికుడి - శ్రీకాళహస్తి రైలుమార్గానికి సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో పని ఎప్పుడో పూర్తి అయింది. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో దర్శి నుంచి కనిగిరి వరకు నిర్మా ణ పనులు కొనసాగుతున్న పనులకు రూ.170.80 కోట్లు కేటాయించింది. గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్ మార్గంలో దిగువమెట్ట - నంద్యాలఘాట్ సెక్షన్ పనులకు రూ.148.76 కోట్లు కేటాయించారు.

నాగార్జునకొండలో.. పర్యాటకుల సందడి

మాచర్ల రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు, ఆదివారం కావడంతో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో పర్యాటకుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పర్యాటకులు మండలంలోని విజయపురిసౌత్‌లోని లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు లాంచీల్లో ప్రయాణించారు. మ్యూజియంలోని బుద్ధుడి ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుడి పాలరాతి విగ్రహం, మహాస్థూపం, అశ్వమేధ యజ్ఞశాల, స్నానాల ఘాట్, బోధి వృక్షం తదితరాలను సందర్శించారు. అనంతరం ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. లాంచీల ద్వారా రూ.46,600 ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.



లాంచీ స్టేషన్‌లో పర్యాటకులు

పంట రుణాలు రూ.27,390.14 కోట్లు

సిద్ధమైన వ్యవసాయ ప్రణాళిక

- పంటలన్నింటికీ పెరిగిన పరపతి
- వారం రోజుల్లో ఏరువాక ప్రారంభం
- మిరప పంట ఎకరాకు రూ.1.47 లక్షలు
- వరికి రూ.52 వేలు.. పత్తికి రూ.55 వేలు

వరుణుడి పలకరింపుతో... రైతు పులకరించాడు. సాగుకు సమాయత్తమవుతున్నాడు. మరో వారంలో ఏరువాక రానున్నది. దీంతో ప్రభుత్వం జిల్లాల వారీగా రుణాల లక్ష్యం ప్రకటించింది. ఈ మేరకు తప్పనిసరిగా బ్యాంకర్లు రైతులకు వ్యవసాయ రుణాలు అందజేసి ఆదుకోవాలని ఆదేశించింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో 14.72 లక్షల మంది రైతులకు రుణాలు పంపిణీ చేయాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పంట రుణాల లక్ష్యం రూ.27,390.14 కోట్లుగా నిర్ధారించారు. ఖరీఫ్, రబీలో పంట రుణాల లక్ష్యాన్ని జిల్లాల వారీగా లీడ్ బ్యాంకు నిర్ణయించింది. సాగు వ్యయం ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో పంటలకు పరపతిని కూడా పెంచారు. దరఖాస్తు చేసిన వెంటనే రుణం మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


నరసరావుపేట ప్రాంతంలో దుక్కి దున్నుతున్న రైతు

జిల్లాల వారీగా లక్ష్యం ఇలా..

జిల్లా	రైతులు	లక్ష్యం(కోట్లలో)
పల్నాడు	6,01,656	10,589.32
బాపట్ల	3,94,041	7,194.69
గుంటూరు	4,76,804	9,606.13

రుణాలు ఇలా..

పంట రకం	మొత్తం (ఎకరాకు)
పసుపు	రూ.22 వేల నుంచి 27 వేలు
మొక్కజొన్న	రూ.45 వేల నుంచి రూ.47 వేలు
పొగాకు(వర్జీనియా)	రూ.లక్ష నుంచి రూ.1.10 లక్షలు
పొగాకు(నాటు)	రూ.42 వేల నుంచి రూ.46 వేలు
కంది	రూ.26 వేల నుంచి రూ.30 వేలు
మినుము	రూ.26 వేల నుంచి రూ.30 వేలు
పెసర	రూ.22 వేల నుంచి రూ.25 వేలు
శనగ	రూ.34 వేల నుంచి 37 వేలు

(నరసరావుపేట, గుంటూరు - ఆంధ్రజ్యోతి)

రుతు పవనాలు విస్తరిస్తున్నాయి. వరుణుడి పలకరింపుతో రైతులు సాగుకు సమాయత్తమవుతున్నారు. ఏరువాక రోజున రైతులు పుడమి తల్లికి పూజలు చేసి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. పొలాల్లో దుక్కులు దున్నే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరోవైపు విత్తన సేకరణలో నిమగ్నమైన రైతులు సాగుకు రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధమవుతున్నాయి. జిల్లాల వారీగా పంటలకు పరపతి పంపిణీ లక్ష్యాలను నిర్ధేశించి లీడ్ బ్యాంకులు ఉత్తర్వులను బ్యాంకులకు జారీ చేశాయి. జూలై 15న సాగునీరు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కౌలు రైతులకు గత ఏడాది కంటే అధికంగా రుణ అర్హత కార్డులు పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. అయితే సాగుకు కౌలు రైతులు సిద్ధమవుతున్నా వీరిని గుర్తించే ప్రక్రియ (మిగతా 7వ పేజీలో)


గతంలో బండరాళ్లు, పిచ్చిమొక్కలతో నిండిన పాఠశాల ఆవరణ

నాడు అధ్వానం.. నేడు అభివృద్ధి

దుర్గిలోని గిరిజన పాఠశాలకు మహర్దశ

దుర్గి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): దుర్గి సమీపంలో ఇంతకాలం అభివృద్ధికి దూరంగా.. అధ్వానంగా ఉన్న కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాలకు మహర్దశ పట్టింది. గతంలో పాఠశాల ఆవరణ దట్టమైన ముళ్లపొదలు, బండరాళ్లతో దర్శనమిచ్చేది. నిత్యం విష సర్పాలు సంచరిస్తూ భయాందోళన కలిగించేవి. మురుగునీటితో అధ్వానంగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. కాగా విద్యార్థినుల ఇబ్బందులు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి వచ్చాయి. దీంతో ఆయన ఆదేశాలతో ఎంపీపీ యేచూరి సునీతాశంకర్, టీడీపీ సీనియర్ నేత లింగా రమేష్ నేతృత్వంలో పాఠశాల ఆవరణను ఇటీవల శుభ్రం చేయించారు. ముళ్ల పొదలు, బండరాళ్లను తొలగించారు. విద్యార్థుల క్రీడలకు అనువుగా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. అలాగే పాఠశాలకు భారీ గేటును కూడా ఏర్పాటు చేశారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.

అభివృద్ధికి నోచుకున్న పాఠశాల ప్రాంగణం


తప్పిన తిప్పలు

దుకాణాల వద్దే రేషన్ పంపిణీ

- రేషన్ షాపులకు క్యూ కట్టిన లబ్ధిదారులు
- డోర్ డెలివరీ చిక్కులు తప్పాయంటూ హర్షం
- సరుకులు అందజేసిన ఎమ్మెల్యేలు, అధికారులు


వినుకొండ సట్టుబజారులో పేదలకు రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

గుంటూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తమ వీధికి రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక.. రోడ్డుపై క్యూలో నిల్చోలేక.. బియ్యం అందుతుందా లేదా అన్న ఆందోళనలకు చెక్‌పడింది. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండీయూ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేసి పాత విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆదివారం నుంచి రేషన్ సరుకుల పంపిణీని డీలర్ల వద్దే చేపట్టింది. దీంతో లబ్ధిదారులు రేషన్ తిప్పలు తప్పాయన్న ఆనందంతో డీలర్ల దుకాణాల వద్ద క్యూ కట్టారు. ఇక నుంచి తమకు కుదిరినప్పుడు సరుకులు తెచ్చుకోవచ్చని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలానికి కార్డుదారులకు కష్టాలు తప్పాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఎట్టకేలకు ఈ నెల ఒకటో తేదీ నుంచి పాత విధానాన్నే అమల్లోకి తెచ్చింది. తొలిరోజే పెద్దసంఖ్యలో కార్డుదారులు షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయి. లబ్ధిదారులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు వెళ్లి డీలర్ల వద్దే సరుకులు తెచ్చుకునే వీలు కల్పించారు.


బారులు తీరిన ప్రజలు

ఎక్కడికక్కడ ప్రారంభించిన ఎమ్మెల్యేలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పునరుద్ధరించిన కార్యక్రమం కావడంతో తొలిరోజు ఆదివారం పలు నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు రేషన్ షాపులకు వెళ్లి సరుకుల పంపిణీని ప్రారంభించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అధికారులు కూడా ఎక్కడికక్కడ రేషన్ దుకాణాలకు వచ్చిన కార్డుదారులకు స్వయంగా సరుకులు అందజేశారు. గుంటూరులో ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ వసంతరాయపురంలో సరుకుల పంపిణీని ప్రారంభిం చారు. రేషన్ అక్రమాలను కట్టడి చేయడంలో తొలి అడుగు పడిందని ఈ సందర్భంగా వారు చెప్పారు.

వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే సరుకులు

దివ్యాంగులు, 65 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు రేషన్ సరుకులను ఇళ్లకు తీసుకువెళ్లి అందించేందుకు సంబంధించి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎక్కడికక్కడ ఆ బాధ్యత డీలర్లకే అప్పగించారు. అయితే వారు ఎండీయూ వాహనాలు వినియోగించరాదు. ఇలా గుంటూరు జిల్లాలో 67,052 దివ్యాంగులు, వయోవృద్ధుల కార్డులు ఉండగా వారికి ప్రత్యేకంగా సరుకులు అందించేందుకు డీలర్లు సమాయత్తమవుతున్నారు. ఇదేవిధంగా పల్నాడు, బాపట్ల జిల్లాల్లో కూడా డీలర్లు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఎఫ్‌సీఐ ఏపీసీసీ చైర్మన్‌గా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు




గుంటూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంప్రదింపుల కమిటీ చైర్మన్‌గా నరసరావుపేట ఎంపీ, పార్లమెంట్‌లో టీడీపీ ఫ్లోర్‌లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎఫ్‌సీఐసీసీ చైర్మన్‌గా ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఆహార, ధాన్యం సేకరణ, ఇతర పంటల ఉత్పత్తులు, గోడౌన్లలో నిల్వలు, ఆహార పదార్థాల నాణ్యత, రవాణా, స్టోరేజ్ నష్టాలు తదితర అంశాలను పర్యవేక్షిస్తారు. ఏమైనా మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే కేంద్రానికి సిఫార్సులు చేస్తారు. ఈ కమిటీలో ఎంపీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెక్రటరీ స్థాయి అధికారి, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్, కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసే నాన్-అఫిషియల్ సభ్యులు ఉంటారు. మెంబర్ సెక్రటరీగా ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ వ్యవహరిస్తారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమై చర్చిస్తుంది. ప్రొక్యూర్‌మెంట్, స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్ ఆపరేషన్స్‌ని పర్యవేక్షించే అధికారం ఈ కమిటీకి ఉంటుంది. తిండి గింజల నాణ్యత గురించి ఏమైనా ఫిర్యాదులు వస్తే గిడ్డంగులను తనిఖీ చేయొచ్చు. కాగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు కేంద్రం ఈ పదవి ఇవ్వడంపై టీడీపీ నేతలు, శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

యోగాతో ఒత్తిడి దూరం

యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్

నరసరావుపేట కల్చరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే ఒత్తిడిని యోగాతో దూరం చేసుకోవచ్చని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. యోగాంధ్రలో భాగంగా ఆదివారం మెప్మా ఆధ్వర్యంలో నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర ఉద్యోగులు శిక్షకులతో కలిసి యోగాసనాలు వేశారు.


యోగ చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పల్నాడు రోడ్డులో యోగ చేస్తున్న ఉద్యోగులు

చెల్లింపులకు చిక్కులు

- రైతులను వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు
- గత ప్రభుత్వ హయాంలో లోపాలే.. శాపాలు
- నిర్దేశిత లక్ష్యాలకు దూరంగా నీటి తీరువా వసూళ్లు

అస్తవ్యస్తంగా శిస్తు విధానం



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాగునీటి రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా పడకేయించింది. ఈ క్రమంలోనే నీటి తీరువా వసూళ్లను కూడా విస్మరించింది. ఆయకట్టు సాగును కంప్యూటరీకరణ చేసే పేరుతో వైసీపీ ప్రభుత్వం చేసిన హడావిడి ఇప్పుడు నీటి తీరువా చెల్లింపులకు ప్రతిబంధకంగా మారింది. గతంలో నీటి తీరువా శిస్తు చెల్లించినా ఇప్పటికీ బకాయిలు చూపడం ఒక ఎత్తయితే చెల్లించాల్సిన మొత్తం కన్నా ఆన్‌లైన్‌లో అదనంగా చూపడం వంటి విచిత్రాలు వెలుగులోకి వస్తున్నాయి. 2020 వరకు మాన్యువల్ విధానంలో జరిగే నీటి తీరువా చెల్లింపులను గత ప్రభుత్వం ఆన్‌లైన్ పేరిట ప్రక్రియను అస్తవ్యస్తం చేసింది. శిస్తు చెల్లించడానికి రైతులు సిద్ధంగా ఉన్నా సాంకేతిక చిక్కుల వల్ల ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. నీటి తీరువా వసూళ్లలో ఇప్పటి వరకు 40 శాతం కూడా చేరుకోలేదు. నీటి తీరువా వసూళ్లలో ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా (మిగతా 7వ పేజీలో)

క్యాన్సర్‌తో పోరాడి.. కిరీటాన్ని గెలుచుకుని..



చిన్నప్పుడు ఏదైనా చిన్న దెబ్బతగిలితేనే ఎంతో హైరానా పడిపోతారు అందరూ. కానీ క్యాన్సర్ అంటే ఏంటో సరిగా తెలియని వయసులోనే దాని బారిన పడి పోరాడి గెలిచి నేడు ప్రపంచ సుందరిగా నిలిచారు ఓపల్ సుచాత షుంగ్‌సిరి. క్యాన్సర్‌తో తనలా ఎవరు ఇబ్బంది పడకూడదని 'ఓపల్ ఫర్ హర్' అనే ప్రాజెక్ట్‌ను ఆమె ప్రారంభించారు. దీని ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్నారు ఈ థాయ్‌లాండ్ భామ. ఈ ప్రాజెక్ట్ గురించి పలు సందర్భాల్లో ఆమె పంచుకున్న సంగతులు..

ఆరోగ్యమే ప్రధానం

క్యాన్సర్ నన్ను, నా ఆలోచనలను ఎంతో మార్చింది. మనిషి జీవితంలో ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని నా అభిప్రాయం. ఎందుకంటే ఆరోగ్యం ఉంటేనే తన లక్ష్యాలు చేరుకోగలరు, ఏదైనా సాధించగలరు.

నాకు పదహారవ ఏటనే రొమ్ములో కణితి ఉన్నట్లు తెలిసింది. ఈ విషయం తెలిసినప్పుడు ఎంతో బాధ పడ్డా, భయపడ్డా. నాకిక భవిష్యతే లేదని నిరాశ చెందా. కానీ భయంలో నుంచి నాలో ధైర్యం పుట్టుకొచ్చింది. దానితో క్యాన్సర్‌ను జయించా. అయితే ఆ పరిస్థితుల్లో నా కుటుంబం, చుట్టూ ఉన్న సమాజం నాకెంతో అండగా నిలబడింది. మరి నాలా ఇలాంటి అండ లేని వారి పరిస్థితి ఏంటనే ఆలోచనే 'ఓపల్ ఫర్ హర్' స్థాపనకు పునాది అయింది.

నాలా అండ లేని వారి కోసం

క్యాన్సర్ సంక్లిష్ట సమయంలో ఎదుర్కొన్న అనుభవాలను తెలిసిన వారితో పంచుకున్నాను. నేను చెప్పిన ఆ అనుభవాలు తమకు స్ఫూర్తినిచ్చిందని, తాము క్యాన్సర్‌ను జయించామని కొందరు చెప్పారు. అప్పుడే క్యాన్సర్ రోగులకు అవగాహనతో పాటు మనోధైర్యాన్ని అందించాలని అర్థమయింది. నాలానే క్యాన్సర్‌ను జయించిన వారి జీవిత కథలు చెప్పి మరికొందరికి జీవితం మీద ఆశ కలిగించాలని నిర్ణయించుకున్నా. ఆలోచన అయితే ఉంది కానీ దానిని సరైన వేదిక లేదు. 'ఓపల్ ఫర్ హర్' స్థాపనతో ఆ వేదిక దొరికింది.


నా సంపాదన కూడా..

'ఓపల్ ఫర్ హర్' ప్రాజెక్ట్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన, దానిని ముందుగా గుర్తించాల్సిన ఆవశ్యకత తెలియజేశా. క్యాన్సర్‌ను జయించిన వారితో పాడ్‌కాస్టులు, వైద్యులతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంతో మందిలో ఆత్మస్థైర్యం నింపడం ప్రారంభించా. అయితే ఆ తరువాత నాకో భయంకరమైన చేదు నిజం తెలిసింది. అదేంటంటే చాలా మందికి ఆస్పత్రులకు వెళ్లేందుకు డబ్బులు లేవని. దాంతో అలాంటి వారి కోసం నిధుల సేకరించడం మొదలుపెట్టా. నా సంపాదన కూడా నిరుపేద మహిళల చికిత్స కోసం విరాళంగా ఇచ్చేశా. ఆపై ఆస్పత్రులు, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు, లాభాపేక్ష లేని సంస్థలు ఆర్గనైజేషన్లు, థాయ్‌లాండ్ ప్రజారోగ్య శాఖతో కలిసి పనిచేయడం ప్రారంభించా. ఇలా ఇప్పటి వరకూ ఎంతోమంది థాయ్ మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించా. ప్రస్తుతం ఈ మిస్‌వరల్డ్ పోటీల ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన గురించి 'ఓపల్ ఫర్ హర్' స్వరాన్ని ప్రపంచమంతా వినిపించగలిగా.

ప్రపంచమంతా విస్తరించాలి..

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు. థాయ్‌లాండ్‌లోనే ఏటా సుమారు 2 వేల మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు. వీటిలో 5 శాతం కంటే తక్కువ కేసులు మాత్రమే తొలి దశలో బయటపడుతుండడం బాధాకరం. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే సులభంగా దానిని జయించవచ్చు. అందుకే 'ఓపల్ ఫర్ హర్' కేవలం థాయ్‌లాండ్‌కు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అనుకుంటున్నా. ప్రపంచ నలుమూలల ఉన్న రొమ్ము క్యాన్సర్ బాధితులకు జీవితంపై ఆశలు రేకెత్తించాలని భావిస్తున్నా.

ఆంధ్రజ్యోతి
6
నవ్య
కుటుంబ కదంబం
సోమవారం • 2 జూన్ 2025



క్రికెట్ గేమ్‌లో అమ్మాయిలకే భవిష్యత్తు!

మన వాళ్లకు క్రికెట్ అంటే పిచ్చి. గ్రౌండ్‌లో అయినా మొబైల్‌లో అయినా.. "ఈ మధ్యకాలంలో అబ్బాయిలే కాదు అమ్మాయిలు కూడా క్రికెట్ గేమ్ ఆడటం బాగా పెరిగింది.." అంటారు 'రియల్ క్రికెట్' అనే మొబైల్ గేమ్‌ను అభివృద్ధి చేసిన టీమ్‌లో ఒకరైన అంజూ మన్‌కర్. ఆమెను నవ్య పలకరించినప్పుడు ఈ గేమ్‌కు సంబంధించిన అనేక విశేషాలు వెల్లడించారు.

"క్రికెట్ చాలా మందికి జీవితాల్లో ఒక భాగం. వీరిలో ఎక్కువ మంది గ్రౌండ్స్‌కు వెళ్లి ఆడలేరు. దీనితో మానిటర్స్ ముందు.. మొబైల్స్‌లోను ఆడుతూ ఉంటారు. గతంలో ఈ గేమ్స్‌కు కొన్ని పరిమితులు ఉండేవి. మాకు 2013లో ఒక మంచి క్వాలిటీ ఉన్న క్రికెట్ గేమ్‌ను తయారుచేయాలనే ఆలోచన కలిగింది. ఫుట్‌బాల్‌లో మనకు మంచి మంచి మొబైల్ గేమ్స్ ఉన్నాయి. అలాంటిది మనం కూడా తయారుచేస్తే- ప్రపంచమంతా దానిని ఆడతారు అనే ఆలోచనతో రియల్ క్రికెట్‌ను అభివృద్ధి చేయటం ప్రారంభించాం. అప్పుడు మా టీమ్ కేవలం ఆరుగురు మాత్రమే! మేము దీనిని అభివృద్ధి చేసిన తర్వాత 2020లో జాక్‌సన్ డైస్ అనే కంపెనీ కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఈ మధ్యకాలంలోనే క్రాఫ్టన్ అనే కంపెనీ కూడా భాగస్వామిగా చేరింది. క్రాఫ్టన్ మాతో చేరటం వల్ల అంతర్జాతీయంగా ఈ గేమ్‌కు మరింత ఆదరణ లభిస్తుందని భావిస్తున్నా. మొదట్లో ఈ గేమ్‌ను తయారుచేసినప్పుడు కొన్ని లక్షల మంది మాత్రమే డౌన్‌లోడ్ చేసేకొనేవారు. ఇప్పుడు ఈ సంఖ్య 50 కోట్లకు చేరింది.

చాలా కష్టం..

గేమింగ్ అంటే చాలా మంది సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తే చాలు అనుకుంటారు. గేమింగ్‌లో సాఫ్ట్‌వేర్ ఎంత ప్రధానమో.. కళాత్మకంగా ఉండటం కూడా అంతే ప్రధానం. క్రికెట్‌లాంటి గేమ్‌ను అభివృద్ధి చేయటం ఒక కోణం నుంచి చూస్తే పెద్ద సవాల్ అనే చెప్పాలి. మరో కోణం నుంచి చూస్తే కొంత సులువు అనే చెప్పాలి. ఈ కారణాలు నేను వివరిస్తాను. షూటింగ్‌లాంటి గేమ్‌ను తయారుచేస్తున్నామనుకుందాం. చాలా మందికి షూటింగ్‌లో రూల్స్ తెలియవు. అందువల్ల వారికి ఆ రూల్స్ సులభంగా అర్థమయ్యేలా గేమ్‌ను తయారుచేయాలి. ఇది ఒక పెద్ద సవాల్. క్రికెట్‌లాంటి గేమ్‌లో రూల్స్ అందరికీ తెలుసు. అందువల్ల ఈ రూల్స్‌ను ఆడేవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని ఉండదు. అయితే ఈ గేమ్ వాస్తవిక ప్రపంచానికి దగ్గరగా ఉండాలి. భావోద్వేగాలు ఉండాలి. ఆడేవ్యక్తికి నిజంగా గ్రౌండ్‌లో ఉన్నంత భావన కలగాలి. ప్రతి రోజు గ్రౌండ్‌లో ఆడినప్పుడు ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతాయో.. వాటన్నింటినీ బేరీజు వేసుకుంటూ ఈ గేమ్‌ను అభివృద్ధి చేయాలి. ఒక రోజులో రెండు గంటలు ఈ గేమ్ ఆడినా బోరు కొట్టకూడదు. లేకపోతే గేమర్స్ దీనిని ఆదరించరు. అందువల్ల మేము ఈ గేమ్‌ను తయారుచేసేటప్పుడు చిన్న చిన్న విషయాలపై కూడా దృష్టి పెట్టాం. లేకపోతే గేమర్స్ దీనిని వదిలేసి ఇతర గేమ్స్‌లోకి వెళ్లిపోతారు.

> **అమ్మాయిలు కూడా..**
>
> ఒకప్పుడు క్రికెట్ కేవలం పురుషుల ఆట మాత్రమే. భారత ఉపఖండంలో ఇప్పటికీ ఎక్కువ మంది అబ్బాయిలే ఈ గేమ్‌ను ఆడతారు. అయితే ఈ మధ్యకాలంలో ఈ గేమ్‌ను ఆడుతున్న అమ్మాయిల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఉదాహరణకు ప్రతి రోజూ మా గేమ్‌ను 20 లక్షల మంది ఆన్‌లైన్‌లో ఆడుతూ ఉంటారు. వీరిలో 11 శాతం అమ్మాయిలు ఉంటారు. మా దగ్గర ఉన్న గణాంకాల ఆధారంగా చూస్తే వీరి సంఖ్య పెరుగుతూ వస్తోంది. భవిష్యత్‌లో మరింతగా పెరుగుతుంది. మేము అమ్మాయిల టీమ్‌లతో ప్రత్యేకమైన గేమ్‌ను తయారుచేయాలనుకుంటున్నాం. ఇక ఏ ప్రాంతంలో ఎక్కువగా క్రికెట్ గేమ్‌ను ఆడతారు అనే విషయాన్ని గమనిస్తే- మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు.. హైదరాబాద్ అని చెప్పవచ్చు. ఇక్కడ నుంచి మా గేమ్‌ను ఎక్కువగా ఆడతారు.

గేమింగ్‌లో తక్కువే..

గేమింగ్ అనేది ఒక ప్రత్యేకమైన క్రీడ. ఈ గేమ్స్‌ను తయారుచేసే కంపెనీలు కూడా ప్రత్యేకమైనవే! అయితే మహిళా గేమింగ్ డెవలపర్స్ ప్రస్తుతం తక్కువనే చెప్పాలి. ఒక కంపెనీలో 10 మంది మగ డెవలపర్స్ ఉంటే.. అమ్మాయిలు ఇద్దరు మాత్రమే ఉంటారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. వీటిలో ఒకటి- గేమింగ్‌ను ఒక సీరియస్ ఐటీ పరిశ్రమగా భావించకపోవటం. ప్రతి ఏడాది కొన్ని వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న పరిశ్రమ ఇది. కానీ దీనిని ఐటీలో భాగంగా భావించరు. ఈ ధోరణిలో మార్పు వస్తే ఎక్కువ మంది అమ్మాయిలు గేమింగ్ అభివృద్ధిలో పాలుపంచుకుంటారు. ఇక చిన్నప్పటి నుంచి అమ్మాయిలు కళల వైపు వెళ్లాలని.. అబ్బాయిలు ప్లే స్టేషన్స్ వంటివి ఆడాలనే భావన తల్లితండ్రుల్లో ఉంటుంది. కానీ ఈ మధ్యకాలంలో ఈ విభజన చెరిగిపోతోంది. అమ్మాయిలు కూడా ప్లేస్టేషన్ల వంటివి ఆడుతున్నారు. ఇంకో పదేళ్లలో ఈ విభజన పూర్తిగా చెరిగిపోతుంది. ఆ సమయానికి గేమింగ్‌కు ఐటీ పరిశ్రమలో ఒక సముచిత స్థానం లభిస్తుంది. అప్పుడు క్రికెట్ గేమ్‌లో అమ్మాయిలకే భవిష్యత్తు ఉందని చెప్పాలి.

దోమలను పారద్రోలే మొక్కలు ఇవే..!

వానాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. సాయంత్రం కాగానే గుంపులుగా దోమలు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. ఇవి రాత్రిపూట నిద్రపోనివ్వవు. వీటివల్ల పలు రకాల వ్యాధులు కూడా సోకుతాయి. దోమలను నివారించేందుకు ఇంటి చుట్టూ కొన్ని రకాల మొక్కలు పెంచితే సరిపోతుంది అంటున్నారు నిపుణులు.



- ఇంటి ప్రధాన ద్వారానికి ఎదురుగా తులసి మొక్కను ఏర్పాటు చేస్తే దోమలు లోనికి రావు. బాల్కనీలు, కిటికీల గోడల మీద కూడా చిన్న కుండీల్లో తులసి మొక్కను పెంచవచ్చు.
- ఇంటి పరిసరాల్లో యూకలిప్టస్, నీలగిరి మొక్కలు పెంచితే మంచి ప్రయోజనం కనిపిస్తుంది. ఈ మొక్కలు విడుదల చేసే ఘాటైన వాసనలకు దోమలు నశించిపోతాయి.
- చాలామంది దోమలు వచ్చే సమయానికి ఇంటి తలుపులు మూసేస్తూ ఉంటారు. అయినప్పటికీ బాల్కనీలు, కిటికీల నుంచి దోమలు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. ఇలాంటప్పుడు ఆ ప్రదేశాల్లో వెడల్పాటి కుండీలు ఏర్పాటు చేసి పుదీనా, నిమ్మ గడ్డి, రోజ్‌మేరీ, లావెండర్, బంతిపూల మొక్కలు పెంచాలి. ఈ మొక్కల ఆకులు, పూల నుంచి వెలువడే సువాసనలు సరిపడక దోమలు దూరంగా పారిపోతాయి. ఈ మొక్కల కుండీలను ఇంట్లో అమర్చుకుంటే దోమలన్నీ బయటికి వెళ్లిపోతాయి.



- సిట్రోనెల్లా అనేది ఓ గడ్డి మొక్క. ఇది సుగంధాన్ని వెదజల్లుతుంది. ఈ మొక్కని కిటికీల దగ్గర, ఇంటి చుట్టూ గోడల వెంబడి పెంచితే దోమలు దూరంగా వెళ్లిపోతాయి.
- దోమలు ఎక్కువగా తిరిగే ప్రదేశంలో వెల్లుల్లి మొక్కను పెంచితే పది రోజుల్లో దోమలన్నీ నశించిపోతాయి.
- గుమ్మానికి ఇరుపక్కలా హార్స్‌మింట్, స్నేక్‌ప్లాంట్, ఆలియం, సేజ్, జెరేనియం మొక్కల కుండీలు పెడితే దోమలు ఇంట్లోకి రావు.
- గడ్డి చేమంతి మొక్క కూడా దోమలను పారద్రోలుతుంది. దీని పూలు పసుపు, తెలుపు, ఎరుపు, గులాబీ, ఊదా రంగుల్లో ఉంటాయి. ఇంటి ముందు వేలాడే కుండీలను ఏర్పాటు చేసుకుని వాటిలో ఈ మొక్కను పెంచితే ప్రయోజనం ఉండడమే కాకుండా పరిసరాలు అందంగా కనిపిస్తాయి.



ఆమె పయనం... సమున్నతం

న్యూస్‌మేకర్

అంజలి సూద్... భారత సంతతికి చెందిన ఈ అమెరికన్ గురించి ఇప్పుడు నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. కారణం... ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయం... 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్' (పర్యవేక్షక మండలి) సభ్యురాలిగా ఆమెను ఎంపిక చేయడం. అమెరికా ఓటీటీ 'ట్యూబి' సీఈఓగా ఉన్న అంజలి... గతంలో విమియో, అమెజాన్ తదితర ప్రముఖ కంపెనీల్లో ఉన్నత హోదాల్లో పని చేశారు. వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించి... లాభాల బాట పట్టించారు. 'విద్యాశక్తి ద్వారా అమ్మానాన్నలు నా గురించి కన్న కలలను నిజం చేశాను. దాన్ని రేపటి తరానికి అందించాలని కోరుకొంటున్నాను' అంటున్న 41 ఏళ్ల అంజలి విజయ ప్రస్థానం ఇది.



అమెరికాలో ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం... హార్వర్డ్ విశ్వవిద్యాలయం మధ్య వివాదం తీవ్రస్థాయికి వెళ్లింది. ఈ తరుణంలో అంజలి వర్సిటీ 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్' సభ్యురాలిగా ఎంపిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పదవిలో ఆమె రెండేళ్లు కొనసాగుతారు. 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్'... హార్వర్డ్ రెండో అత్యున్నత పాలకమండలి. లిబరల్ పార్టీ నాయకుడిగా ఎన్నికైన మార్క్ కార్నే బోర్డులో తన సభ్యత్వానికి రాజీనామా చేయడంతో, ఆ ఖాళీని అంజలితో భర్తీ చేసింది వర్సిటీ. ఆమె హార్వర్డ్ పూర్వ విద్యార్థిని కూడా.

అదే వర్సిటీలో...

అంజలిది అమెరికాలో స్థిరపడిన పంజాబీ కుటుంబం. డెట్రాయిట్‌లో పుట్టిన ఆమె... ఫ్లింట్ నగరంలో పెరిగారు. పద్నాలుగేళ్ల వయసులో 'ఫిలిప్స్ అండోవర్ అకాడమీ'లో చదివేందుకు మసాచుసెట్స్ వెళ్లారు. 2005లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో బీఎస్సీ పూర్తి చేశారు. 2011లో హార్వర్డ్ వర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. ఇప్పుడు అదే వర్సిటీ పాలక మండలిలో కీలక బాధ్యతలు చేపట్టారు.

ఉన్నత హోదాలు...

బీఎస్సీ అవ్వగానే ఉద్యోగ జీవితంలోకి ప్రవేశించిన అంజలి కెరీర్ వాయు వేగంతో దూసుకుపోయింది. 2005- 2014 మధ్యకాలంలో ఆమె సాజెంట్ అడ్వైజర్స్, టైమ్ వార్నర్, అమెజాన్‌లలో ఫైనాన్స్, మీడియా విభాగాల్లో పని చేశారు. తరువాత 'విమియో' గ్రూప్‌లో గ్లోబల్ మార్కెటింగ్ హెడ్‌గా బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల తిరక్కుండానే ఆ కంపెనీకి సీఈఓ అయ్యారు. అంజలి సారథ్యంలో కంపెనీ కంటెంట్ ప్రొడక్షన్ నుంచి కంటెంట్ క్రియేటర్లకు సాఫ్ట్‌వేర్ టూల్స్ అందించే స్థాయికి ఎదిగింది. ఎన్నడూ చూడని లాభాలను ఆర్జించింది. ప్రత్యక్ష ప్రసారాలకు ఉద్దేశించిన 'లైవ్ స్ట్రీమ్', వీడియో ఎడిటింగ్ కోసం తెచ్చిన 'మ్యాజిస్టో' యాప్‌లతో పాటు 'వైర్‌మ్యాక్స్, విబ్బిట్' సాఫ్ట్‌వేర్ స్టార్టప్‌లను 'విమియో' సొంతం చేసుకోవడంలో అంజలిదే ప్రముఖ పాత్ర.

కొత్త బాధ్యతలు...

తాజాగా హార్వర్డ్ వర్సిటీ బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్‌కు ఎంపిక కావడంతో తన కల నెరవేరిందంటారు అంజలి. 'మా అమ్మానాన్న నా గురించి ఎన్నో కలలు కన్నారు. విద్యాశక్తి ద్వారా ఆ కలలను నేను సాకారం చేయగలిగాను. దీన్ని తరువాతి తరాలవారికి అందించాలనేది నా సంకల్పం' అంటున్న అంజలి... హార్వర్డ్ అందుకు సరైన వేదికగా భావిస్తున్నారు. అంతేకాదు... ఆమె ప్రస్తుతం 'సిరియస్ ఎక్స్ఎమ్, డోల్బీ లేబరెటరీస్'కు బోర్డు మెంబర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 'చేంజ్ డాట్ ఓఆర్జీ'కి చైర్మన్‌గా ఉన్నారు.

అందరిలో ఆసక్తి...

హార్వర్డ్‌లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న విదేశీ విద్యార్థుల సమాచారం ప్రభుత్వానికి ఇచ్చేందుకు వర్సిటీ నిరాకరించడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిగణిస్తున్నారు. దీంతో అటు వర్సిటీకి, ఇటు ట్రంప్ ప్రభుత్వానికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో వర్సిటీ పాలక మండలిలో అంజలి కీలక బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమె కార్యాచరణ ఎలా ఉంటుందనేదానిపై అందరిలో ఆసక్తి నెలకొంది.

అవార్డులు ఎన్నో...

ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ 40 అండర్ 40' జాబితాలో చోటు దక్కించుకున్న అంజలి ఎన్నో అవార్డులు, గౌరవ సత్కారాలు అందుకున్నారు. 2019లో ఆమెకు 'న్యూయార్క్ ఉమెన్ ఇన్ ఫిలిమ్ అండ్ టెలివిజన్' అవార్డు లభించింది. గత సంవత్సరం 'ది హాలీవుడ్ రిపోర్టర్' ప్రకటించిన వినోద రంగంలో అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో అంజలికి చోటు దక్కింది. అంచెలంచెలుగా ఎదుగుతూ కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఆమె నికర ఆదాయం దాదాపు రూ.73 కోట్లు. ఇదంతా వివిధ కంపెనీలకు అందించిన సేవల ద్వారా పొందిన ప్రతిఫలం. సాధించాలన్న పట్టుదల, బలమైన సంకల్పం ఉంటే ఏ లక్ష్యం పెద్దది కాదని అంజలి నిరూపించారు. కలలను ఛేదించి... భావితరాలకు స్ఫూర్తిమంత్రం అయ్యారు.

> **విజయ పరంపర...**
>
> దాదాపు పదేళ్లపాటు విమియో విజయాల్లో భాగస్వామి అయిన అంజలి... 2023లో కంపెనీ నుంచి తప్పుకున్నారు. ఆ వెంటనే ఫాక్స్ కార్పొరేషన్ నుంచి ఆమెకు పిలుపు వచ్చింది. దాని అనుబంధ సంస్థ అయిన 'ట్యూబి' సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. అమెరికాలో ఉచితంగా సినిమాలు, టీవీ షోలు అందించే ఓటీటీ వేదిక ఇది. అంజలి చేరికతో కంపెనీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. నెలకు దాదాపు పది కోట్ల మంది దీన్ని ఉపయోగిస్తున్నారంటే... అందులో ఆమె కృషి గురించి ప్రధానంగా చెప్పుకోవాలి.

శాండ్‌విచ్‌లు అందంగా...

మనం సాధారణంగా శాండ్‌విచ్‌లు చేసుకుని తింటూ ఉంటాం. ఇంటికి అతిథులు వచ్చినప్పుడు మాత్రం వాటిని అందంగా రూపొందించి చక్కగా పళ్లెంలో అమర్చాలని అనుకుంటాం. చూడగానే ఆకట్టుకునేలా శాండ్‌విచ్‌లను ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం...



- ఒక బ్రెడ్‌ను తీసుకుని రెండు త్రిభుజాకారపు ముక్కలుగా కోయాలి. రెంటినీ ఒకదాని పక్కన మరోదాన్ని కాస్త ఎడంగా పెట్టాలి. వీటిపైన పాలకూర ఆకును పెట్టాలి. దీనిమీద టమాటా ముక్కలు, ఛీజ్ తురుం, కొత్తిమీర చీలికలు, ఇతర కూరగాయల ముక్కలు (కేరట్, కీరా, బీట్‌రూట్ లాంటివి) అమర్చాలి.



- ఈ రెండు త్రిభుజాకారపు బ్రెడ్ ముక్కలను ఒకదానితో మరోదాన్ని మూసివేయాలి. లోపల ఉన్న కూరగాయల ముక్కలు పడిపోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఒక పొడవాటి ప్లాస్టిక్ కవర్‌తో ఈ రెండు ముక్కలను కలిపి చుట్టాలి.
- ఒక శాండ్‌విచ్ పేపర్‌ను తీసుకుని పొడవాటి దీర్ఘచతురస్రాకారంలో కత్తిరించాలి. ఈ పేపర్‌తో ముందుగా తయారుచేసుకున్న శాండ్‌విచ్‌ను కోన్ మాదిరి చుట్టాలి. తరవాత ఒక పళ్లెంలో జాగ్రత్తగా పెట్టాలి. శాండ్‌విచ్ పేపర్‌మీద సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఏదైనా రాయవచ్చు.



- పళ్లెంలో ఖాళీ ఉన్నట్లయితే కూరగాయల ముక్కలను అందమైన ఆకృతుల్లో పేర్చవచ్చు. అవసరమైతే మొలకలు, డ్రైఫ్రూట్స్ కూడా చేర్చవచ్చు.

ఎండుద్రాక్ష నీళ్లతో ప్రయోజనాలు



డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. అందుకే చాలామంది ఉదయాన్నే నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష తింటుంటారు. అయితే పరగడుపున నల్ల ఎండుద్రాక్ష నీళ్లను తాగడం వలన కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం..

- ఈ నీళ్లలో ఫైబర్ ఉంటుంది. అది అజీర్తి సమస్యలను దూరం చేస్తుంది.
- ఈ నీళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది.
- ఈ నీళ్లలో సహజసిద్ధంగా ఉండే చక్కెర, కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.
- ఈ నీటిలో ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తహీనత దరిచేరకుండా చేస్తాయి.
- ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం బీపీని నియంత్రిస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగిస్తాయి. దాంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.
- ఈ నీళ్లలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి చర్మ సమస్యలను దూరం చేస్తాయి
- 10- 15 నల్ల ఎండు ద్రాక్షలను తీసుకుని నీళ్లతో బాగా కడిగాలి. ఇప్పుడు వాటిని ఓ గ్లాసుడు మంచి నీళ్లలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పరగడుపున ఆ నీటిని తాగేయాలి. నానబెట్టిన ఎండుద్రాక్షలను కూడా తినేయవచ్చు.

పంట రుణాలు.. రూ.27,390.14 కోట్లు

(5వ పేజీ తరువాయి)

ఇంకా ప్రారంభం కాలేదు.

వ్యయానికి అనుగుణంగా..

ఏటేటా పెరుగుతున్న సాగు వ్యయానికి అనుగుణంగా పంటలకు పరపతిని పెంచారు. పంటల వారీగా ఏ పంటకు ఎంత రుణం మంజూరు చేయాలనేది అధికారులు నిర్ధారించారు. వరి సాగు వ్యయం ఎకరాకు రూ.43,000 అవుతుందని అంచనా వేశారు. ధాన్యం దిగుబడి ఎకరాకు రూ.58,000గా నిర్ధారించారు. ఈ మేరకు వరి సాగు ఎకరాకు ఖరీఫ్‌లో రూ.46,000 నుంచి 52,000 రుణం ఇవ్వాలని బ్యాంకులకు లీడు బ్యాంకు సూచించింది. రబీలో వరి సాగుకు ఎకరాకు రూ.50 వేలు నుంచి 55 వేలు రుణం మంజూరు చేయనున్నారు. పత్తి ఎకరాకు సాగు వ్యయం రూ.45,500 అవుతుందని అంచనా వేశారు. ఎకరాకు రూ.75,210 విలువైన పత్తి దిగుబడి ఉంటుందని అంచనా వేశారు. పత్తి సాగుకు ఎకరాకు రూ.48 వేలు నుంచి 55 వేలు రుణం ఇవ్వాలని నిర్ణయించారు. బోర్లు, కాల్వల కింద మిరప సాగుకు వ్యయం రూ.1,47,400,దిగుబడి రూ.3,38,000,వర్షాధార పొలాల్లో వ్యయం రూ.88,500, దిగుబడి రూ.2,00,000 అవుతుందని అంచనా వేశారు. మిరపకు ఎకరాకు రూ.1.50 లక్షల రూ.1.75 లక్షలు వరకు రుణం ఇవ్వనున్నట్లు లీడ్ బ్యాంకు ప్రకటించింది.

సాగునీటిపై.. ఆశలు

శ్రీశైలానికి 31,425 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

సకాలంలో పంటలకు నీటి విడుదలకు అవకాశం

రోహిణీకార్తెలోనూ జలాశయాలకు వరద పోటెత్తుతోంది. కర్ణాటకలో కురుస్తోన్న వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టుకు 37 వేల క్యూసెక్కులకు పైగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పైగా ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఖరీఫ్ సాగుకు సకాలంలో సాగునీటి విడుదల జరుగుతుందని సాగర్ కుడి కాల్వ, కృష్ణా పశ్చిమ డెల్టా రైతులు ఆశిస్తున్నారు. ఏటా జూలై మొదటి వారంలో కృష్ణా డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తారు. అయితే ఈ సంవత్సరం కొన్ని రోజులు ముందుగానే విడుదల చేసేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతోన్నది. ఇప్పటికే శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో మొదలైంది. శనివారం ఉదయం ఒక దశలో 70 వేల క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో వెళ్లి ఆ తర్వాత మధ్యాహ్నానికి 37,870 క్యూసెక్కులకు తగ్గింది. వరద పెరుగుతుందని విద్యుత్ ఉత్పాదన చేసి 10,176 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు కూడా విడుదల చేశారు. ఆదివారం వరద 31,425 క్యూసెక్కులకు తగ్గుముఖం పట్టడంతో విద్యుత్ ఉత్పాదనని కూడా తగ్గించారు. దీంతో సాగర్‌కు 8,046 క్యూసెక్కులకు తగ్గింది. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం నుంచి మాత్రమే వరదనీరు వస్తున్నది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి కూడా వరద వస్తే వేగవంతంగా శ్రీశైలం నిండి నాగార్జునసాగర్ దిశగా కృష్ణమ్మ ఉరకలేయనున్నది.

చెల్లింపులకు.. చిక్కులు

(5వ పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో అదేమీ కనబడడం లేదు. శిస్తు చెల్లింపులో అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కానీ, సాంకేతిక తప్పులను సవరించడంలో యంత్రాంగం నిర్లక్ష్యం కూడా వసూళ్ల మందకొడిగా సాగడానికి కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికి వసూలైంది రూ.3.80 కోట్లు

ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకి శిస్తు రూ.200 చెల్లించాలి. కృష్ణా పశ్చిమ డెల్టా కింద మొత్తం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5,58,500 ఎకరాల ఆయకట్టు ఉండగా నీటి తీరువా రూ.29 కోట్లుగా రెవెన్యూ విభాగం చెబుతోంది, ఒక్క బాపట్ల జిల్లాలో చూస్తే ఆయకట్టు 3,80,000 ఎకరాలు కాగా శిస్తు వసూలు లక్ష్యం రూ.20 కోట్లుగా ఉంది. అయితే ఇప్పటి వరకు వసూలైంది రూ.3.80 కోట్లు మాత్రమే. ఇప్పటికే కాలువల మరమ్మత్తుల పనులకు ప్రభుత్వం రూ.12 కోట్లు నిధులు విడుదల చేసినట్లు అధికారులు చెబుతున్నారు. నీటి తీరువా వసూళ్లనే ఆ పనులకు ఖర్చు పెట్టాలని నిబంధనలు చెబుతున్నా ఖరీఫ్ గడువు ముంచుకొస్తున్నందున తొలుత కాల్వలను బాగు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే నిధులను విడుదల చేసిందని, తీరువా వసూలు లక్ష్యాలు చేరుకున్నాక ఆ మొత్తాలను తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతుందని యంత్రాంగం చెబుతోంది.

బదిలీలపై... ఉత్కంఠ



వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం

● వాణిజ్య పన్నుల శాఖలో విడుదల కాని మార్గదర్శకాలు ● సమీపిస్తున్న నిషేధం గడువు ● ఉద్యోగుల్లో ఆందోళన

గుంటూరు, జూన్1 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పన్నుల శాఖలో బదిలీల వ్యవహారం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. బదిలీల నిషేధం గడువు సమీపిస్తోన్నా నేటికీ మార్గదర్శకాలు విడుదల కాకపోవడం ఉద్యోగుల్లో టెన్షన్ పుట్టిస్తోంది. పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. బదిలీల గడువు సమీపిస్తున్నా.. నేటికీ మార్గదర్శకాలు విడుదల కాకపోవడంపై ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎ.బాబు విదేశీ పర్యటన నేపథ్యంలో ఇన్‌చార్జి చీఫ్ కమిషనర్‌ను నియమించారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ రీజినల్ కార్యాలయాలకు గుంటూరు జోన్ పరిధిలోని ఉద్యోగులను కేటాయించారు. ఫలితంగా జోన్ పరిధిలోని గుంటూరు-1, 2తో పాటు ఒంగోలు, నెల్లూరు డివిజన్ల ఉద్యోగులు పలువురు అక్కడికి బదిలీపై వెళ్లాల్సి వచ్చింది.

సొంత డివిజన్‌లపై ఆశలు..

తాజా బదిలీల్లోనైనా ఆర్‌వో కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగులు తిరిగి సొంత డివిజన్‌లకు రావచ్చన్న ఆశల్లో ఉన్నారు. బదిలీల్లో తాము కోరుకున్న స్థానాలకు వచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. గుంటూరు జోన్ పరిధిలో నాలుగు డీసీటీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. అలానే 11 జీఎస్‌టీవో పోస్టులకు ఉద్యోగోన్నతులు కల్పించాల్సి ఉంది. బదిలీలపై ఆర్‌వో కార్యాలయాలు, ఇతర డివిజన్‌ల నుండి అర్హులైన జీఎస్‌టీవోలు రావాల్సి ఉండగా, మరో ఐదుగురికి ఉద్యోగోన్నతి కల్పించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

గడువు పొడిగించే అవకాశం

వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల బదిలీలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు పన్నుల వసూళ్లలో తలమునకలవుతున్న నేపథ్యంలో బదిలీలు ఇప్పుడు నిర్వహించే పరిస్థితి లేదని చెబుతున్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రత్యేకంగా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆలోచనలో ఉన్నట్లు ఆశాఖ వర్గాలు తెలిపాయి. ప్రత్యేకంగా మార్గదర్శకాలతో బదిలీల కార్యక్రమం నిర్వహించాలని ఉన్నతాధికారులు తలంపుతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

వైసీపీ హయాంలో దుర్మార్గాలపై.. జగన్‌కు లేఖరాస్తా

● అప్పుడు తప్పులు చేసి, ఇప్పుడు మాపై నిందలా
● ఐదేళ్ల పాలనలో అట్టడుగు స్థాయిలో గురజాల అభివృద్ధి
● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



వైసీపీ నేతలు చేసిన అరాచకాలను చూపుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జూన్ 1(ఆంధ్రజ్యోతి): అధికారం ఉందని గత ఐదేళ్ల అడ్డగోలుగా గురజాల నియోజకవర్గంలో అరాచకాలకు పాల్పడి, ఆడబిడ్డలపై అసత్య పోస్టులు పెట్టిన వారిని పోలీసులు విచారిస్తుంటే వైసీపీ నేతలు తమ పేర్లు ఎక్కడ బయటకు వస్తాయోనని గోల చేస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు చేసిన అరాచకాలు, దుర్మార్గాలు చూసేందుకు గురజాలకు రావాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు లేఖ రాస్తానని యరపతినేని తెలిపారు. గత ఐదేళ్ల గురజాల నియోజకవర్గంలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయని కాసు మహేష్‌రెడ్డి, నర్సరావుపేటలో మాత్రం ప్రాజెక్టును పూర్తి చేసుకున్నాడన్నారు. వైసీపీ నేతల నాసిరకం మద్యంతో ఎంతోమంది అనారోగ్యం పాలయ్యారని, వేల మంది చనిపోయారన్నారు. పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు లోపు పూర్తి చేస్తామని, టిడ్కో ఇళ్లపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని యరపతినేని తెలిపారు. 90 శాతానికిపైగా మెడికల్ కళాశాల పనులు పూర్తి అయ్యాయని వైసీపీ నేతలు వీడియోలు రిలీజ్ చేస్తున్నారని, పనులు ఎంత శాతం పూర్తి అయ్యాయో తెలుసుకునేందుకు త్వరలోనే మెడికల్ కళాశాలను సందర్శిస్తామన్నారు. రెండేళ్ల లోపు జానపాడు రోడ్డు ఆర్‌వోబీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ఐదేళ్ల లింకు రోడ్లు ఒక్కటి కూడా పూర్తి చేయలేదని తెలిపారు. మేజర్లు, మైనర్ల మరమ్మతులకు ఇప్పటికే రూ.2 కోట్ల నిధులు మంజూరు కాగా, మరో రూ. 2 కోట్లు వచ్చాయన్నారు. డీఎంఎఫ్ ఫండ్‌తో గత ఐదేళ్లు.. ఒక్క కమ్యూనిటీ హాల్, బ్రిడ్జి కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం పది నెలల్లో పిడుగురాళ్ల, జానపాడుతోపాటు మరికొన్ని గ్రామాల్లో కాపు, కాకతీయ, బీసీ కమ్యునిటీ హాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. ఇప్పటికే మూడు మున్సిపాలిటీలకు రూ. 300 కోట్లు మంజూరు అయ్యాయని, తాజాగా గురజాల, పిడుగురాళ్లలకు రూ. 10 కోట్లను మున్సిపల్ మంత్రి నారాయణ కేటాయించారని చెప్పారు.

వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

వైసీపీ కార్యకర్తలు, నాయకులు చెప్పినట్లు చేసి వారి ట్రాప్‌లో పడొద్దని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. రెచ్చగొట్టి దాడులకు, గొడవలకు పాల్పడేలా చేసి, వారే కేసులు నమోదు చేయించి, వారందరిని తమ వెంట ఉండేలా వైసీపీ నేతలు క్రిమినల్ ఆలోచనలో ఉన్నారని ఆయన హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలు తమ పనులు తాము చేసుకుంటూ హాయిగా జీవించాలని.. వైసీపీ నేతల ట్రాప్‌లో పడి జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఎన్నికల్లో తంగెడలో బాంబు దాడులకు పాల్పడి విధ్వంసాలతో దివ్యాంగుల దుకాణాలను ధ్వంసం చేసిన వ్యక్తిని వైసీపీ నేతలు కాపాడాలని పోలీస్ స్టేషన్‌కు గుంపులుగా వెళ్లడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. తప్పులు వాళ్లు చేసి, విచారణకు పోలీసులు పిలిస్తుంటే టీడీపీ వారిని రెచ్చగొట్టేలా మాట్లాడటం వైసీపీ నేతలకు సమంజసం కాదని హితవు పలికారు. రేగుల గడ్డలో కొన్ని రోజుల క్రితం వైసీపీకి చెందిన వ్యక్తి పాండు రంగారావు అనే కానిస్టేబుల్ చొక్కా పట్టుకున్నాడని, కూటమి ప్రభుత్వంలో కూడా విధ్వంసాలకు పాల్పడితే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని యరపతినేని మండిపడ్డారు. ఏమైనా చట్టప్రకారమే చర్యలు ఉంటాయే తప్పా టీడీపీ శ్రేణులు ప్రతి దాడులకు దిగబోరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, పాండురంగ శ్రీను, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనగిరి శ్రీను, పిల్లి చెన్నారావు, కటకం అంకారావు, ముప్పాళ్ల సాంబయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష

● 2,277 మంది అభ్యర్థుల గైర్హాజరు



పరీక్షా కేంద్రం వద్ద సమీక్షిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ అభ్యర్థుల రాత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. కేంద్రాల వద్ద ఎస్పీ సతీష్ కుమార్ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 15 పరీక్ష కేంద్రాల్లో 10,511 మంది అభ్యర్థులకు గాను 8,234 మంది హాజరయ్యారు. 2,277 మంది గైర్హాజరయ్యారు. ఎస్పీ సతీష్‌కుమార్ స్వయంగా పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

రౌడీషీటర్ల ఆగడాలు అరికట్టాల్సిందే..

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన

తెనాలి అర్బన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్ల ఆగడాలు అరికట్టేందుకు పోలీసులు తీసుకున్న చర్యలు సరైనవేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కానీ, రౌడీషీటర్లకు కుల సంఘాలు వత్తాసు పలికితే వారి దౌర్జన్యాలకు అడ్డు ఆపు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెనాలిలో విలేకర్లతో ఆదివారం ఆయన మాట్లాడారు. విచారణ కోసం తీసుకెళ్లేందుకు వచ్చిన కానిస్టేబుల్‌పై రౌడీషీటర్లు దాడి చేయడం దుర్మార్గమన్నారు. అనాథ, ఎస్సీ మహిళను కానిస్టేబుల్ చిరంజీవి వివాహం చేసుకున్నా రని, వారికి జరిగిన అన్యాయాన్ని కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి మత్తులో చిరంజీవిని చంపి ఉంటే.. ఆ కుటుంబానికి ఏం సమాధానం చెప్పేవారని ప్రశ్నించారు. హంతకులకు, రౌడీలకు మద్దతు ఇస్తే కుల సంఘాల ఐక్యత దెబ్బతింటుందని హితవు పలికారు. నిజంగా దళితులకు అన్యాయం జరుగుతుంటే తాము కూడా ముందుంటామన్నారు. రాజకీయ ముసుగులో దళిత, కుల సంఘాలు.. రౌడీషీటర్లను వెనకేసుకురావడం సరికాదన్నారు.

క్రీడల్లో గురువుల పాత్ర కీలకం

● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి
● ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు



విజేతకు ట్రోఫీ అందజేస్తున్న జస్టిస్ చీమలపాటి రవి, ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ

గుంటూరు(తూర్పు), జూన్ 1(ఆంధ్రజ్యోతి): క్రీడాకారుల ప్రావీణ్యం వెలికితీసేందుకు గురువుల పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి అన్నారు. రెండు రోజులుగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఎడ్ల రాజ్యలక్ష్మి మెమోరియల్ ఫస్ట్ ఇన్విటేషన్ బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవతేజతో పాటు న్యాయమూర్తి పాల్గొని, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతిభతో పాటు క్రమశిక్షణ అవసరమని క్రీడాకారులకు సూచించారు. అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ తనిఖీ అధికారి వర్మను ఘనంగా సత్కరించారు. తూర్పుగోదావరి, చిత్తూరు జిల్లా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌లో చిత్తూరు జిల్లా విజేతగా నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో హెచ్ ఫౌండేషన్ విజయం సాధించింది. విజేతకు జస్టిస్ చీమలపాటి రవి, ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ ట్రోఫీ అందజేశారు. టీడీపీ నాయ కులు దామచర్ల శ్రీనివాస్, పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, మేక రాహుల్ చౌదరి, ఎడ్ల రత్న దివ్యాన్ష్ హెచ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఏఎస్ఐ అనంతలక్ష్మి మృతి

గుంటూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ ఐ అనంతలక్ష్మి క్యాన్సర్‌తో ఆదివారం మృతి చెందారు. గుంటూరులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ ఆమె చికిత్స పొందుతున్నారు. ఆమె మరణం పట్ల జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, స్టేషన్ సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అంత్యక్రియలకు జిల్లా పోలీస్ విభాగం తరఫున రూ.లక్ష ఏఎస్ఐ కుటుంబ సభ్యులకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐలు కృష్ణయ్య, నారాయణ, జిల్లా ఇన్‌చార్జి వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, పోలీస్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. శాఖపరమైన అధికార లాంఛ నాలతో అనంతలక్ష్మి అంత్యక్రియలు నిర్వహించారు. అనంతలక్ష్మి కానిస్టేబుల్‌గా 1992లో చేరి గుంటూరులోని లాలాపేట, పట్టాభిపురం, తెనాలి, పొన్నూరు, కొత్తపేట, పిసిఆర్ ఎస్సీ, ఎస్టీ సెల్‌లో విధులు నిర్వహించారు. ఏఎస్సై ఉద్యోగోన్నతి పొందారు.



మట్టి ఖర్చులకు నగదు అందిస్తున్న సీఐ కృష్ణయ్య

సీతారామయ్య హైస్కూల్‌ను సందర్శించిన జస్టిస్ చీమలపాటి రవి



జస్టిస్ చీమలపాటి రవిని సత్కరిస్తున్న యలమంచిలి శివాజీ, విష్ణు తదితరులు

గుంటూరు కార్పొరేషన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌ను హైకోర్టు జడ్జి జస్టిస్ రవి చీమలపాటి సందర్శించారు. ఆదివారం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు వచ్చిన ఆయన హైస్కూల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా జస్టిస్ రవి మాట్లాడుతూ సీతారామయ్య ఆశయాలకు అనుగుణంగా నేటి సమాజానికి మంచి విలువలు అందేలా విద్యాబోధనతో పాఠశాలను నడపడం అభినందనీయమన్నారు. పాఠశాల పాలక వర్గ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, దేవినేని శేషగిరిరావు, దామచర్ల శ్రీనివాసరావు, బాస్కెట్‌బాల్ అకాడమీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుంటుపల్లి హరగోపాల్ పాల్గొన్నారు.

నిర్బంధ బదిలీ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి

● ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్



ఆర్జేడీ లింగేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

గుంటూరు (విద్య) జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా ఎస్ఏ కేడర్‌లో వివిధ సబ్జెక్టుల నుంచి క్యాడర్ జూనియర్లుగా గుర్తించి వారిని పీఎస్ హెచ్‌ఎం కోసం తప్పనిసరిగా బదిలీకి దరఖాస్తు చేయమని ఆదేశాలు జారీ చేయడం శోచనీయమని ఏఐఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకుడు లింగేశ్వరరెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు డీ పెదబాబు మాట్లాడుతూ సీనియార్టీ జాబితాలో సమానమైన పాయింట్లు వచ్చినప్పుడు క్యాడర్ సీనియార్టీలో మెరిట్ ప్రకారం జాబితా రూపొందించాల్సి ఉందన్నారు. కానీ, క్యాడర్ సీనియార్టీ మెరిట్ ప్రకారం కాకుండా... పుట్టిన తేదీలను బట్టి జాబితా తయారు చేయడం సరి కాదని పేర్కొన్నారు. జీవోకి విరుద్ధంగా ఉన్న బదిలీలను వెంటనే సరిచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుబ్బారెడ్డి, ఎస్టీయూ నాయకులు శ్యామ్, దిబ్బయ్య, బాజీ, వెంకట్రావు పాల్గొన్నారు.

పీఎస్ హెచ్‌ఎం పోస్టులు ఎస్‌జీటీలకు ఇవ్వాలి



డీఈవో సీవీ రేణుకకు వినతిపత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

గుంటూరు (విద్య) జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో 219 మంది జూనియర్ స్కూల్ అసిస్టెంట్ టీచర్లను నిర్బంధంగా పీఎస్ హెచ్‌ఎంలుగా బదిలీ చేయడం విరమించుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్, ఎం.కళాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డీఈఓ సీవీ రేణుకకు వినతిపత్రం అందజేశారు. పీఎస్ హెచ్‌ఎం పోస్టులు ఎస్‌జీటీలకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. ఎస్ఏలకు మ్యాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సహాధ్యక్షుడు గుంటూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఆదినారాయణ, ఎండీ షకీలా బేగం, కె.రంగారావు, బెల్లంకొండ ప్రసాదు, ఎం.కోటిరెడ్డి, సీనియర్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి

నాదెండ్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు వివరాల మేరకు.. యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామ పరిధిలోని తిరుమల నూలు మిల్లు లో ప్రియతమ్ మాలిక్(24), సోదరుడు శ్రీతమ్ మాలిక్‌తో కలసి పనిచేస్తూ..అక్కడే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. శనివారం అర్ధరాత్రి మిత్రుడు లిట్టుతో కలసి ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేటకు వెళ్లి వస్తున్నాడు. ప్రసన్న వంశీ నూలు మిల్లు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రియతమ్ మాలిక్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడ్డ లిట్టూను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ సొత్తు కొన్న బంగారు వ్యాపారి.. పోలీసుల విచారణ

నరసరావుపేట రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి చోరీకి గురైన అరకేజీ బంగారం, ఏడు కేజీల వెండి కొనడంతో అతనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం వెలుగులోకి వచ్చింది. చిలకలూరిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రకాష్ నగర్‌కు చెందిన ఓ మహిళకు తాను చోరీ చేసిన ఏడు కేజీల వెండి, అరకేజీ బంగారం విక్రయించినట్లు అతను పోలీసులకు చెప్పాడు. దీంతో సదరు మహిళను విచారించగా.. ఈ మొత్తం సొత్తును ఓ ప్రముఖ బంగారు వ్యాపారికి విక్రయించినట్లు ఒప్పుకుంది. దీంతో సదరు వ్యాపారిని నరసరావుపేట పోలీసులు శని, ఆదివారాలు విచారణకు పిలిచినట్లు సమాచారం. పల్నాడు జిల్లాకు చెందిన ఓ ప్రజాప్రతినిధి సదరు వ్యాపారికి అండగా పోలీసుల వద్దకు వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై నరసరావుపేట డీఎస్పీ కొమ్మనబోయిన నాగేశ్వరరావును వివరణ కోరగా.. ఘటన వాస్తవమేనని, వ్యాపారిని విచారిస్తున్నామని సమాధా నం ఇచ్చారు. పూర్తి వివరాలు సోమవారం వెల్లడిస్తామన్నారు.

అడవి పంది మాంసం విక్రేతల అరెస్టు

యడ్లపాడు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సొలస గ్రామ పరిధిలో శనివారం రాత్రి అడవి పంది మాంసం విక్రేతలను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి ఉన్న మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురిని జిల్లా అటవీశాఖాధికారులకు అప్పగించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

● వైసీపీ కార్యకర్తకు రూ.4లక్షలు మంజూరు



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో పార్టీల బేదాభిప్రాయాలను చూడబోమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 2వ వార్డుకు చెందిన నల్లమేకల గురమ్మ తీవ్ర అనారోగ్యసమస్యతో బాధపడుతోంది. ఈ విషయం ఆ వార్డుకు చెందిన పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గురమ్మ కుటుంబసభ్యులు వైసీపీకి చెందినవారని, ఆమె ఆరోగ్యం విషమంగా ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గురమ్మ వైసీపీకి చెందినప్పటికి ఒక జీవితాన్ని నిలబెట్టేందుకు పార్టీలు చూడబోనని చెప్పి సీఎం రిలీఫ్‌ఫండ్‌కు ఎమ్మెల్యే సిఫార్సు చేశారు. దీంతో రూ.4 లక్షలు మంజూరుకాగా ఆదివారం గురమ్మ కుమారుడు సైదారావుకు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 26మందికి వివిధ అనారోగ్య సమస్యల చికిత్సకు రూ.43లక్షల 80వేల 550 చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని పంపిణీ చేశారు.

అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్

● రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్లలో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జూన్ 1(ఆంధ్రజ్యోతి): డీలర్లు సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే సస్పెండ్ చేసేలా రెవెన్యూ అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం పిడుగురాళ్లలో రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతంగా నిత్యావసర సరుకుల పంపిణీ అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఎండీయూ వాహనా ల వల్ల కార్డుదారులు ఇబ్బందులు పడ్డారని, వాహనాలకే రూ.1200కోట్లు దుర్వినియోగం చేసిందన్నారు. ఇకనుంచి 1వ తేదీ నుంచి 15వరకు కార్డుదారులకు డీలర్ వద్దే రేషన్ పంపిణీ చేసేలా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఎన్నికల హామీ మేరకు పింఛన్‌ను ఇంటి వద్దకే వెళ్లి ఇస్తున్న ఘనత చంద్రబాబుదన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త చిన్న సుబ్బారావు, ఆర్‌డీవో వి.మురళీ కృష్ణ, తహశీల్దార్ మధుబాబు, కమీషనర్ పి. శ్రీధర్, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ తురకా వీరాస్వామి, కనిగిరి శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, బాబావలి, అమీర్‌అలీ, సుత్తారు నాగమల్లేశ్వరరావు, కటకం అంకారావు, కామిశెట్టి రమేష్, బీజేపీ కాశీ, పిల్లి చెన్నారావు పాల్గొన్నారు.

రేషన్ షాపులు ప్రారంభం

మాచవరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిపోల వద్దనే రేషన్ సరుకుల పంపిణీని మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. మాచవరంలో డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి ప్రారంభించగా, మిగిలిన గ్రామాల్లో సర్పంచ్‌లు, టీడీపీ నేతలు, ఎంపీటీసీలు ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా డీలర్లు వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని డీటీ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆర్‌డీవో మురళీ కృష్ణ, కూటమి నేతలు

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లిలోని రేషన్ షాపులో సరుకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురాం నగర్‌లో రేషన్‌షాపులో ఆదివారం సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ సరుకులు తీసుకోవాలంటే ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించిందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. 65 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటివద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తారన్నారు. పలువురికి ఆయన రేషన్ సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు యెలినేడి రామస్వామి, మస్తాన్‌వలి, దరువూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా జాన్‌బాబు, తహసీల్దార్ చక్రవర్తి, కోమటినేని శోభారాణి, పూజల వెంకటకోటయ్య, కొటారు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రోజుకు రెండు పూటల రేషన్ పంపిణీ

రాజుపాలెం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఇక నుండి నెలలో 15రోజుల పాటు రోజుకు రెండుపూటల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ దుర్గేశ్వరరావు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్‌షాపులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

● నకరికల్లు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన నకరికల్లులో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగోతు శౌరయ్య, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, ఆకుల పెద వెంకటేశ్వర్లు, సంగుల అప్పారావు,కొండలు, గోపి, దాసరి వెంకయ్య, ఆంజనేయులు, పౌలు పాల్గొన్నారు.

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ సరుకులు డీలర్ల నుంచి కార్డుదారులకు అందజేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి అన్నారు. ఆదివారం నకరికల్లు మండలం కుంకలగుంటలో రేషన్ షాపులను ప్రారంభించి కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాండ్ర వెంగళరావు, గార్లపాటి వెంకటేశ్వర్లు, గంటా జగదీష్, కనుమూరి సాంబశివరావు, నందిగం రామయ్య, ప్రకాశం, బాషా, దగ్గుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం రేషన్ షాపుల వద్ద నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆదివారం కార్డుదారులకు నిత్యావసరాలను రేషన్ డీలర్లు అందించారు.



నకరికల్లు: కుంకలగుంటలో రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి

● సత్తెనపల్లి రూరల్: మండలంలోని పాకాలపాడు, రెంటపాళ్ళ గ్రామాలలో ఉన్న రేషన్‌దుకాణాలను గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ప్రారంబించారు. కార్డుదారులకు ఇబ్బందిలేకుండా రేషన్ అందజేయాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొనికినేని సత్యనారాయణ, కోమటినేని శ్రీనివాసరావు, షేక్ నన్నేషాహెబ్, చెన్నమల్లు మోహన్‌బాబు తదితరులున్నారు.



రుద్రవరంలో చల్లా పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

పవన్‌కల్యాణ్ అభినందన సభ

అచ్చంపేట జూన్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రవరంలో గ్రామానికి చెందిన చల్లా రమేష్‌బాబు, భువనేశ్వరిల కుమారుడు చల్లా పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌లు అభినందించారు. ఆదివారం రాత్రి రుద్రవరంలో పవన్‌కల్యాణ్ అభినందన సభ జరిగింది. యూపీఎస్సీ పోటీ పరీక్షలలో ఆలిండియాలో 146వ ర్యాంకు సాధించిన పవన్‌కల్యాణ్‌ను అభినందించేందుకు వందలాది మంది రుద్రవరం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులను కూడా సన్మానించారు. పవన్‌కల్యాణ్ కష్టపడి చదివి ర్యాంకు సాధించడం జిల్లాకే గర్వకారణం అని కొనియాడారు. అభినందన సభలో వెన్నా సాంబశివారెడ్డి, కిలారి రాజన్‌బాబు, గంటా ఉషారాణి, డాక్టర్ మామిళ్ళపల్లి మధుసూదనరావు, గంటా వెంకటేశ్వరరావు, బిక్కి సీతయ్య, నందిగం ఆశీర్వాదం, మద్దిరాల గంగాధర్, జి.కోటేశ్వరరావు, వేగుంట రాణీ, సాయిరెడ్డి, చిలుకా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నెమలిపురిలో ఎమ్మెల్యే కన్నా ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

రాజుపాలెం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలిపురి గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు చేశా రు. ప్రజలందరూ సు ఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే కన్నా చెప్పారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, పూజల వెంకటకోటయ్య, గంగవరపు రామలక్ష్మణరావు, గుత్తా వెంకట్రావు, నల్లమోతుల శ్రీనివాసరావు, అంచుల నరసింహరావు, పులిబండ్ల సాంబశివరావు, చిన్నబోయిన రాఘవరావు, అంకాళ్ల ప్రభుదాసు, దుడ్డు అప్పారావు తదితరులు ఉన్నారు.

క్రీస్తు బోధనలు సర్వమానవాళికి అనుసరణీయం

క్రోసూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): క్రీస్తు బోధనలు సర్వమానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం క్రోసూరు ఏఈఎల్‌సీ చర్చి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ సుందరరావు ఎమ్మెల్యేకి ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

మానవతా వాది బాలకృష్ణ

సత్తెనపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మానవతా వాది నందమూరి బాలకృష్ణ అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశం మెచ్చేలా నటించి పద్మభూషన్ అవార్డును ముద్దాడిన కళామతల్లి ముద్దుబిడ్డ బాలకృష్ణ అన్నారు. బాలకృష్ణకు యన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు లభించడం శుభపరిణామం అన్నారు. బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

సత్తెనపల్లి రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలని అబ్బూరు మాజీ సర్పంచ్ కట్టా రమేష్ అన్నారు. జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అబ్బూరు, ఫణిదం, నందిగామ గ్రామాలలో ఆదివారం మొక్కలు నాటారు. ఫౌండేషన్ ప్రతినిధులను రమేష్, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మర్రి శ్రీనివాసరావు, పి.బ్రహ్మయ్య, రుద్రపోగు కృష్ణ, చింతపల్లి గురవయ్య, ఓ గురవయ్య, బక్కా జ్యోతి, బక్కా సుబ్బారావు, ఓలేటి కుమారి పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ కమిటీ చైర్మన్‌గా లావు ఎన్నికపై హర్షం

కారంపూడి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కమిటీ చైర్మన్‌గా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలును కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల పరిషత్ ఉప ఎంపీపీ గాడిపత్రి పూర్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.

● పెదకూరపాడు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఎఫ్‌సీఐ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్‌గా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను కేంద్ర ప్రభుత్వం నియమించడంపై జీడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. శ్రీకృష్ణదేవరాయలు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు కూడా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

అక్రమాలు అరికట్టేందుకు డీలర్ల వద్దే రేషన్ పంపిణీ

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




క్రోసూరు ఎస్సీ కాలనీలో దివ్యాంగురాలి ఇంటికి వెళ్ళి రేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టడంతోపాటు వినియోగదారులకు నిరంతరాయంగా రేషన్ సరుకులను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం డీలర్ల ద్వారానే సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం క్రోసూరులో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రోసూరు ఎస్సీ కాలనీలో పలువురు దివ్యాంగులకు, వృద్ధులకు ఆయన రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల పేరుతో అనేక అక్రమాలకు పాల్పడిందని, రేషన్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అధికార పార్టీ నాయకులు దోచుకున్నారన్నారు. 1వ తేదీ నుంచి 15వరకు ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాలలో ప్రజలు డీలర్ల వద్ద రేషన్ తీసుకోవచ్చన్నారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్‌లు కాంధ్రు కాశీయ్య, ఏపూరి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి వేగుంట రాణి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గుడిపాడు భాష, గాదే సూర య్య, తోకా వెంటకరావు ఉన్నారు.

● పెదకూరపాడు: ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీచేస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ అన్నారు. పెదకూరపాడులోని చౌకడిపోలలో రేషన్ పంపి ణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగురైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబురావు, టీడీపీ మండల నాయకులు ఏటుకూరి బ్రహ్మయ్య, మద్దినేని వెంకటసత్యనారాయణ, అంద్ర ప్రసాద్, డాక్టర్ అవ్వారి ప్రసాద్, వీఆర్వోలు షేక్ జాన్ సైదా, ఎన్ నరసింహారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు మండలంలోని గ్రామాలలో రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు బియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో జాస్తి వీరాంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ: మండల గ్రామాలలో ఉన్న చౌకధరల దుకాణాలను ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రేషన్ మాఫియాకు తెరదించుతూ కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. సోమవారం నుంచి రేషన్ షాపులలో సరుకులు అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



పెదకూరపాడు: బియ్యం పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు

శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న అధికారులు

కారంపూడి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పేటసన్నిగండ్లలో గల నల్లమల కొండల్లో సింగరుట్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామిని తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డిలు ఆదివారం దర్శించుకున్నారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో నాగిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గాడిపర్తి రమాదేవి, ఆర్ఐ వేముల శ్రీనివాసరావు, వీఆర్వో పలిశెట్టి వెంకటేశ్వర్లు, చావా వీరాంజనేయులు, మధు, కటికల బాలకృష్ణ, దొడ్డా వెంకటనారాయణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్లటౌన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11కేవీ ఎల్‌సీకే ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం సోమవారం పట్టణపరిధిలోని చెన్నకేశవస్వామి దేవాలయం, పాతూరు, యాదవుల బజారు, బురుజు, కన్యకాపరమేశ్వరి ఆలయప్రాంతాల్లో ఉదయం 8నుంచి మధ్యా హ్నం 2గంటల వరకు విద్యుత్‌సరఫరాకు అంతరా యం కలుగుతున్నట్లు ఆ శాఖ పట్టణ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు.

దుర్గిలో..

దుర్గి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): దుర్గిలో సోమవారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీశైలం తెలిపారు. దుర్గి పట్టణ ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాచవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మాచవరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మాచవరంలోని స్కాలర్స్ పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నరసరావుపేట పట్టణానికి చెందిన డాక్టర్ ఎంవి రెడ్డి ఐ హాస్పిటల్ ఆధ్వర్యాన వైద్య సేవలందించారు. సుమారు 100మందికి వైద్య పరీక్షలు జరిపి మందులను అందజేశారు. కొందరిని శస్త్రచికిత్సకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో ముగ్గం వివేకానందరెడ్డి, సృజన పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.

నూతనోత్సాహాన్ని నింపిన మహానాడు

కారంపూడి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తల్లో మహానాడు నూతనోత్సాహాన్ని నింపిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. ఆదివారం నూతన రేషన్ షాపుల ప్రారంభానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ మహానాడు బహిరంగ సభకు ఊహించని రీతిలో లక్షలాది మంది పాల్గొని మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, బొల్నేడి శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి పుల్లయ్య, బొల్నేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక

మాచర్లటౌన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో పూర్తిస్థాయిలో చైర్మన్ పదవికి సంబంధించి కౌన్సిల్‌లో సోమవారం ఎన్నిక జరగనుంది. అలాగే ఖాళీగా ఉన్న రెండు వైస్‌చైర్మన్ స్థానాలను కూడా సభ్యులు ఎన్నుకోనున్నారు.

మునగోడులో చోరీ

అమరావతి, జూన్ 1(ఆంధ్రజ్యోతి) మండలంలోని మునగోడు గ్రామంలో పి.నాగేంద్రమ్మ ఇంటిలో చోరీజరిగింది. ఇంటిలో ఉన్న రూ.10వేల నగదు, 4 గ్రాముల బంగారం అపహరించుకుపోయారు. వారంరోజుల క్రితం ఇంటికి తాళంవేసి కుటుంబ సభ్యులతో వేరే గ్రామం వెళ్లి శనివారం రాత్రి ఆమె తిరిగి ఇంటికి వచ్చింది. ఇంటిలో ఉన్న బీరువా తెరిచి అందులోని దుస్తులు బయటపడవేసి ఉండటం, బీరువాలో ఉంచిన రూ.10వేల నగదు, బంగారం కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా మల్లికార్జునరావు

పిడుగురాళ్ల, జూన్ 1(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా కొత్త మల్లికార్జునరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు హెచ్‌ఎంగా పనిచేసిన ధనలక్ష్మీ కొల్లూరు జడ్పీ పాఠశాలకు బదిలీపై వెళ్లారు.

బ్రహ్మనాయుడు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా శేషిరెడ్డి

కారంపూడి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బ్రహ్మనాయుడు జడ్పీహైస్కూల్ హెచ్‌ఎంగా శేషిరెడ్డి నియమితులయ్యారు. ఆదివారం పట్టణంలోని షిర్డీసాయి సత్యసాయి ఆలయంలో శేషిరెడ్డిని సత్యసాయి సేవాసదన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టి.నాగేశ్వరరావు, వరలక్ష్మణరావు, కృష్ణ, గోపి, అమరయ్య, కె.వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

ఇరికేపల్లి గ్రామ అభివృద్ధికి ఎన్ని కోట్లు కావాలన్నా ఇస్తాం

● గ్రామస్తులకు ఎమ్మెల్యే యరపతినేని హామీ

దాచేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి ఎన్ని కోట్లు కావాలో చెప్పండి.. ఇస్తాం.. ఏం కావాలో అడగండి.. అభివృద్ధి చేస్తాం.. అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఇరికేపల్లి గ్రామస్తులకు భరోసానిచ్చారు. శనివారం రాత్రి దాచేపల్లి నగర పంచాయతీ ఇరికేపల్లి గ్రామంలో అంకాళమ్మ తిరునాళ్ల సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభపై నుంచి ఎమ్మెల్యే ప్రసంగించారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలని, అభివృద్ధికి కలిసి పనిచేయాలన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి నిలిచిపోయిందని, తిరిగి అభివృద్ధి గ్రామాల్లో ప్రారంభమైందన్నారు. దాచేపల్లిలోని కాపు కల్యాణ మండపానికి రూ.50లక్షలు, గామాలపాడులోని ఈద్గా నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెక్కిశెట్టి పున్నారావు, ఈదా నరసింహారెడ్డి, తుమ్మూరి సుధాకరరెడ్డి, ఈదా నర్సిరెడ్డి, తాళ్ల నరసింహారావు, పసుపులేటి బాబురావు, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, తవ్వా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కొమ్ము విజయకుమార్ (ఫైల్‌ఫోటో)

కారు ఢీకొని పాదచారి మృతి

దాచేపల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వేగంగా ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కగా నడుస్తున్న పాదచారుడిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున దాచేపల్లిలోని గ్రోమోరు సమీపంలో జరిగింది. మృతుడు దాచేపల్లిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కొమ్ము విజయ్‌కుమార్ (63)గా గుర్తించారు. మృతునికి భార్య విమల ఉన్నారు. మృతుడు తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. దాచేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

15 రోజులు అందుబాటులో రేషన్ దుకాణాలు

● ఆర్డీవో మురళీకృష్ణ



రేషన్ సరుకులు అందిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ

గురజాలటౌన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాలు ప్రతినెలా 15 రోజులపాటు అందుబాటులో ఉంటాయని ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని మేదరకాలనీలో రేషన్‌షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎండీయూ వాహనాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరుకులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నగేష్, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, నేలవల్లి బొల్లయ్య, శరమాల హనుమంతురావు, పాతూరి రామకృష్ణ, బడిదల శ్రీనివాసరావు, నజీమూన్, ఉప్పిడి నరసింహారావు, జాస్తి ప్రకాష్, బి.మల్లారెడ్డి, పి.మరియబాబు పాల్గొన్నారు.



మాచర్లటౌన్: రేషన్ సరుకులు అందిస్తున్న శివారెడ్డి



దుర్గి: సరకుల పంపిణీలో తహసీల్దార్ ఫణీంద్రకుమార్

ఎండీయూ ఆపరేటర్లు ప్రజలకు నరకం చూపారు..

మాచర్ల రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వం తెచ్చిన ఎండీయూ ఆపరేటర్ల వ్యవస్థతో ప్రజలు నరకం చూశారని టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామియాదవ్ అన్నారు. మండలంలోని విజయపురిసౌత్‌లో రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రేషన్ సరుకులను పారదర్శకంగా దుకాణాల వద్ద పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొత్తపల్లి రేషన్ దుకాణాన్ని తహసీల్దార్ బందెల శ్రీనివాసరావు ప్రారంభించి కార్డుదారులకు రేషన్ సరుకులు అందించారు.

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

టీడీపీ సీనియర్ నేత యాగంటి

మాచర్లటౌన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలోని 9, 13, 15 వార్డులలో ప్రభుత్వ రేషన్ దుకాణాలను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, వీఆర్వో నాగేశ్వరరావు, మంజుల వెంకటేశ్వర్లు, బండ్ల బ్రహ్మం, తిక్కా కొండలు, గోలి వెంకటేశ్వర్లు, భవానీబాయి, చెన్నకేశవ పాల్గొన్నారు.

● వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడులో రేషన్ దుకాణాన్ని ఆదివారం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్డుదారులకు రేషన్ సరుకులు అందించారు.

పారదర్శకంగా రేషన్ పంపిణీ

దుర్గి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ పంపిణీ పారదర్శకంగా ఉండాలని తహసీల్దార్ ఫణీంద్ర కుమార్ అన్నారు. దుర్గి ఒకటో రేషన్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సోమవారం నుంచి రేషన్‌షాపుల ద్వారా ఉచిత రేషన్, సబ్సిడీపై నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నేతలు కటకం రామారావు, జక్కా కొండలు, కపలవాయి శ్రీను, ఓబులశెట్టి కేశవ, వెలిదండి శ్రీను, రుద్రాల రవి, సూరె కృష్ణ, మారుగొండ్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

చౌకదుకాణాలకు పూర్వవైభవం

రెంటచింతల, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాలకు కూటమి ప్రభుత్వం పునఃవైభవం తెచ్చిందని మాజీ ఎంపీపీ శౌంఠిరెడ్డి నాగమ్మనర్సిరెడ్డి అన్నారు. పాలువాయి గ్రామంలో రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మేరి కనకం, సుమంత్‌రెడ్డి, రాజారెడ్డి, రాజ్‌కుమార్, రామకృష్ణ, ఎన్.శ్రీనివాసరావు, తుఫాన్‌రెడ్డి, ఇన్నారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



మాచర్లటౌన్: సరుకులు అందిస్తున్న యాగంటి

● కారంపూడి: పట్టణంలోని రేషన్ దుకాణాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ప్రారంభించారు. కార్డుదారులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండీయూ వాహనాల వల్ల 30శాతం మంది ప్రజలకు రేషన్ అందడం లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బొల్నేడి శ్రీనివాసరావు, ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, శేషగిరి, తండా మస్తాన్‌జాని, తోట నరసింహరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

100 మందికి హోమియో మందుల పంపిణీ

చిలకలూరిపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని జ్ఞాన మందిరంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, శ్రీవాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ కుప్పాల సాయి జగదీశ్వరి సుమారు 100మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆయా సంఘాల నాయకులు కొత్త కోటేశ్వర రావు, రాచమల్లు సూర్యరావు, భవనాశి కోటేశ్వరరావు, చేవూరి కృష్ణమూర్తి, బాలనాగు సాంబశివరావు, కొప్పురావూరు రాధాకృష్ణ, మేళ్లచెరువు గోపాల్, ఆలపాటి కాలేషా, కొత్తూరి కృష్ణకుమార్, కుప్పాల గౌరీ శంకర్ పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

మద్యం సిండికేట్ సభ్యుల మధ్య వివాదం

నరసరావుపేట లీగల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మద్యం సిండికేట్‌లోని వ్యాపారుల మధ్య వివాదం జరిగినట్లు తెలిసింది. పట్టణానికి చెందిన ఓ ప్రముఖ సిండికేట్ ప్రధాన భాగస్వామి సహా భాగస్వాములకు వాటాలు ఇవ్వకుండా లెక్కలు చూపించకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం రాత్రి సిండికేట్ సభ్యులు గొడవకు దిగారు. వినుకొండ రోడ్‌లోని సిండికేట్ భాగస్వామికి చెందిన ఓ బార్ అండ్ రెస్టారెంట్ ముందు శనివారం రాత్రి రెండు స్కార్పియో కార్లలో భాగస్వాములు వచ్చి ఘర్షణకు దిగినట్లు సమాచారం. వారిమధ్య తోపులాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తుదకు ఈ పంచాయతీ ప్రజా ప్రతినిధి వద్దకు చేరడంతో వచ్చే ఆదివారంలోపు లెక్క చూసుకునేలా ఒప్పందానికి వచ్చినట్లు తెలిసింది. ఈ విషయమై మొదటి పట్టణ సీఐ ఎంవీ చరణ్‌ను వివరణ అడుగగా సంఘటన జరిగిన మాట వాస్తవమేనని కానీ ఎటువంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

నేడు రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట, జూన్1 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలంలోని యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామములకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు గృహ, వ్యవసాయ, వాణిజ్య పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.అశోక్ కుమార్ ఆదివారం తెలిపారు.

మానం వెంకటేశ్వర్లుకు మాతృవియోగం

చిలకలూరిపేట, జూన్1 (ఆంధ్రజ్యోతి): జీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు మాతృమూర్తి మానం మాణిక్యమ్మ (89) ఆదివారం గుంటూరులో మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు. సోమవారం ఉదయం 10గంటలకు గుంటూరు నగరంలోని ఏటుకూరు రోడ్డుకు సమీపంలోని హుడా రోడ్‌లోని కమ్మ శేషయ్య గ్రౌండ్‌లోని మానం వెంకటేశ్వర్లు సోదరుడి నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమై సంగడిగుంటలోని హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎండోస్కోపీ విధానంతో అరుదైన శస్త్ర చికిత్స

చిలకలూరిపేట, జూన్1 (ఆంధ్రజ్యోతి): స్థానిక జానకీ నర్సింగ్ హోమ్‌లోని డాక్టర్ బలరామకృష్ణ లివర్ అండ్ గ్యాస్ట్రో సెంటర్లో ఎండోస్కోపీ విధానంతో రాయలసీమకు చెందిన యువతికి అరుదైన శస్త్రచికిత్స జరిపినట్లు డాక్టర్ బలరామకృష్ణ తేజస్వి ఆదివారం తెలిపారు. కడుపులో మూసుకుపోయిన పేగుకు ట్యూబ్ బెలూన్ చికిత్స చేసినట్లు చెప్పారు. పేగుకు ట్యూబ్‌తో ద్వారం కల్పించి, ఆ ట్యూబ్ ద్వారానే ఆహారం పంపుతున్నట్లు వివరించారు. దీంతో రోగి సులభంగా ఆహారం తీసుకోగలుగుతున్నదని తెలిపారు. ఇలాంటి కేసులను శస్త్ర చికిత్స అవసరం లేకుండా ఇప్పుడు అధునాతన పరికరాలు, వైద్య విధానంతో చికిత్స చేయటానికి వీలవుతున్నదని పేర్కొన్నారు.

కమలారామ్‌కు కళాసాహితీ సేవ అవార్డు

వినుకొండ టౌన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మే 31వ తేదీన జరిగిన త్యాగరాయగాన సభలో వినుకొండకు చెందిన కమలారామ్‌కు కళాసాహితీ సేవ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్‌ను సినీనటుడు పృథ్వీరాజ్, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు శిరీష చేతుల మీదుగా అందుకున్నట్లు కమలారామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సాహితీ రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

వైసీపీ కార్యకర్త వైద్యం కోసం రూ.4లక్షలు మంజూరు

పిడుగురాళ్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో పార్టీల బేదాభిప్రాయాలను చూడబోమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 2వ వార్డుకు చెందిన నల్లమేకల గురమ్మ తీవ్ర అనారోగ్యసమస్యతో బాధపడుతోంది. ఈ విషయం ఆ వార్డుకు చెందిన పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గురమ్మ కుటుంబసభ్యులు వైసీపీకి చెందినవారని, ఆమె ఆరోగ్యం విషమంగా ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గురమ్మ వైసీపీకి చెందినప్పటికి ఒక జీవితాన్ని నిలబెట్టేందుకు పార్టీలు చూడబోనని చెప్పి సీఎం రిలీఫ్‌ఫండ్‌కు ఎమ్మెల్యే సిఫార్సు చేశారు. దీంతో రూ.4లక్షలు మంజూరు కాగా ఆదివారం గురమ్మ కుమారుడు సైదారావుకు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 26మందికి వివిధ అనారోగ్య సమస్యల చికిత్సకు రూ.43లక్షల 80వేల 550 చెక్కులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంపిణీ చేశారు.

ఏ షాపులోనైనా రేషన్ తీసుకోవచ్చు

- ప్రతి నెలా 15 రోజులు రేషన్‌షాపులు తెరిచే ఉంటాయి
- త్వరలో బియ్యానికి బదులు డబ్బుల పంపిణీ పథకం
- చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ సట్టు బజారులో రేషన్‌షాపును ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన తదితరులు

వినుకొండ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు మేలు చేసేలా ఇకపై రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో బియ్యం, పంచదార, కందిపప్పు, అవసరమైన సమయాల్లో నిత్యావసర సరుకులను కూడా రాయితీపై అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని సట్టు బజారులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం, పంచదార పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ వ్యాన్‌ల పేరుతో కాకినాడ పోర్టుకు బియ్యం స్మగ్లింగ్ చేశారే తప్ప ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి తెచ్చిన రేషన్ వాహనాల కారణంగా ప్రభుత్వానికి నెలకు రూ.18వేల కోట్లు, ఏడాదికి రూ.21,600కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఇకపై వ్యాన్‌ల కోసం ఎదురుచూడటం, వీధి చివర నిల్చోవడం, సెలవు పెట్టి కూలి పనులు మానుకొని అది ఎప్పుడు వస్తుందా అని రేషన్ బండికోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఇక ఉండదన్నారు. బియ్యం రవాణా వాహనాలపై లబ్ధిదారుల్లో తీవ్ర అసంతృప్తిని గుర్తించి సీఎం చంద్రబాబు వాటిని తొలగించారన్నారు. పైగా నెలకు రెండు రోజులే నిత్యావసరాలు ఇచ్చే వ్యవస్థను రద్దుచేసి ఇక నుంచి ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లోనూ ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు తెచ్చుకునే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డిపోలు అన్నీ తెరిచే ఉంటాయన్నారు. డోపిడీ వ్యవస్థకు అడ్డుకట్టవేయడమే తమ లక్ష్యమని, ప్రభుత్వం తరఫున చేసే ప్రతిపని, ఖర్చుపెట్టే ప్రతి పైసా ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలన్నదే సీఎం చంద్రబాబు ఏకైక ఆశయమని పేర్కొన్నారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు రేషన్‌డీలర్లే వారి ఇళ్లకు వెళ్లి నిత్యావసరాలు అందిస్తారన్నారు. సీఎం చంద్రబాబు మరో కీలక సంస్కరణలు తెస్తున్నారని, బియ్యం కావాలంటే బియ్యం, డబ్బులు కావాలంటే డబ్బులు తీసుకునే మార్పు రాబోతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల మంది రేషన్ కార్డుదారులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తహసీల్దార్ సురేష్, డీటీ మురళీ, ఆర్‌ఐ శ్రీహరి, కౌన్సిలర్ షకీలాబేగం, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీమ్, జనసేన నాయకుడు నాగశ్రీను, జానీ, డీలర్ సంగమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

షాపుల వద్దనే రేషన్ పంపిణీ శుభపరిణామం: కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని, రేషన్ షాపులు వద్దనే కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం శుభ పరిణామమని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులకు రేషన్ షాపుల వద్దనే పంపిణీ చేయడంతో వారికి కుదిరిన సమయంలో వెళ్ళి రేషన్ తెచ్చుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ పంపిణీ పేరుతో అనేక మోసాలు చేసిందని, ఏ ఒక్క లబ్ధిదారునికి ఇంటి వద్దనే రేషన్ ఇచ్చిన సందర్భం లేదని, వీధి చివరన పెట్టి అక్కడికి వచ్చి తీసుకోవాల్సిందిగా వలంటీర్ల ద్వారా చెప్పించడం జరిగిందన్నారు. అక్రమాలను అరికట్టేందుకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిలిపివేసి పాత పద్ధతినే కొనసాగించేలా చర్యలు తీసుకుందని అన్నారు.

రవ్వవరంలో...

నూజెండ్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రవ్వవరం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణం ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గం జనసేన సమన్వయకర్త కే నాగశ్రీను రాయల్, టీడీపీ నాయకులు లగడపాటి వెంకట్రావు, తహసీల్దారు జీ రమేష్ కుమార్, గంగినేని అంజనేయులు, బచ్చు అంజిరెడ్డి, మరిడి సురేష్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట టౌన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఈ నెల నుంచి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజుల పాటు రెండు పూటలా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం మధులత, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బీజేపీ నాయకుడు రంగిశెట్టి రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో...

రొంపిచర్ల జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొనకంచివారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో రేషన్ షాపులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకత కోసం రేషన్ షాపుల వద్ద బియ్యం పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తహసీల్దార్ బండి నిర్మల, గాడిపర్తి సురేష్, మొండితోక రామారావు,, గరికపాటి తాతయ్య, పానుగోటి వెంకటేశ్వర్లు, పానుగోటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో ....

చిలకలూరిపేట, జూన్1 (ఆంధ్రజ్యోతి): అవకతవకలు నిరోధించడానికే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం చెప్పారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామంలోని 72వ నంబర్ రేషన్ షాపు వద్ద, పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని 19వ నంబర్ రేషన్ షాపు వద్ద ఆయన రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం వేళల్లో దుకాణాల్లో రేషన్ అందిస్తారని చెప్పారు. వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి దుకాణదారులే రేషన్ ఇస్తారని తెలిపారు. రాష్ట్రంలో 1కోటి 40 లక్షలకు పైగా రేషన్ కార్డులుంటే, వాటిలో 90 లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తోందని, మిగిలిన కార్డులకు రాష్ట్ర ప్రభుత్వమే సొంత ఖర్చుతో అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్ మోహన్, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, అరెకట్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చిలకలూరిపేటలో రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

లబ్ధిదారులందరికీ రేషన్ సరుకులు అందించాలి: తహసీల్దార్

శావల్యాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లు దుకాణాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ లబ్ధిదారులందరికీ పారదర్శకంగా రేషన్ సరుకులు అందించాలని తహసీల్దార్ అర్జున్‌నాయక్ అన్నారు. శావల్యాపురంలోని రేషన్‌షాపు నెంబర్- 2ను తహసీల్దార్ రిబ్బన్ కట్‌చేసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం రేషన్ నిల్వలు, రికార్డులు, స్టాక్ బోర్డులను పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా నూరుశాతం రేషన్ పంపిణీని పూర్తి చేయాలన్నారు. 65ఏళ్ళు పైబడి వయసున్నవారి కార్డులు మండలంలో 374 కార్డులున్నాయని, వారికి వీఆర్వోలు, డీలర్‌లు వారికి ఇళ్ళ వద్దనే రేషన్ సరుకులు అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, సాగునీటి సంఘాల అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు, మారినేని కొండలరావు, సీనియర్ నాయకులు పాలడుగు సత్యనారాయణ, ఏడుకొండలు, కామినేని లక్ష్మీనారాయణ, చెరుకూరి చౌదరి, కాకాని వేణు, పత్తిపాటి కోటిలింగం, చెరుకూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

యడ్లపాడు మండలంలో...

యడ్లపాడు, జూన్ 1 (ఆంధ్రప్రదేశ్) : ఎండీయూ వాహం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ దుకాణానికి వెళ్లి సరుకుల తెచ్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ టీడీపీ ప్రభుత్వం కార్డుదారులకు అవకాశం కల్పించిందని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం యడ్లపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాలలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేందుకు ఎండీయూ ఆపరేటర్లను ప్రవేశపెట్టిందన్నారు. యడ్లపాడు శివాలయం, ఎర్ర చెరువులో కాలనీలోని రేషన్ దుకాణాల్లో జరిగిన పంపిణీ కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయశ్రీ, డీటీ అనూరాధ, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొని నిత్యావసరాలను పంపిణీ చేశారు.



నరసరావుపేటలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు

ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఈత పోటీలు ప్రారంభం

నరసరావుపేట కల్చరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం 11వ సీనియర్ ఇంటర్ జిల్లా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను స్థానిక శాసన సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు.

పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ వారు ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీలకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి 105మంది పాల్గొన్నట్లు అసోసియేషన్ కార్యదర్శి వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రెసిడెంట్ కపలవాయి విజయకుమార్, ఏపీ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కొంగర రవికాంత్, ప్రెసిడెంట్ ఓబుల్‌రెడ్డి, సెక్రటరీ మోహన్ వెంకట్‌రామ్, ట్రెజరర్ రమేష్, పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.



ఈత పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

చురుగ్గా కాలువల్లో పూడికతీత పనులు



డ్రెయినేజీల్లో పూడిక తొలగిస్తున్న కూలీలు

వినుకొండ టౌన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వర్షం వచ్చిందంటే చాలు ప్రధాన డ్రెయినేజీల్లో పూడిక తొలగించకపోవడంతో మురుగునీరంతా రోడ్లపై ప్రవహించాల్సిన పరిస్థితి వినుకొండలో నెలకొని ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు రూ.20లక్షల వ్యయంతో టెండర్ ద్వారా పూడిక తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్రెయినేజీల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో టన్నుల కొద్ది కాలువల్లో వ్యర్థపదార్థాలతో నిండిపోయింది. మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ కాలువ అడుగుభాగం వరకు పూడిక తొలగించాల్సిందేనని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. దీంతో గత వారం రోజులుగా వినుకొండ పంచాయతీరాజ్ కార్యాలయం నుంచి శివయ్యస్తూపం వరకు ఉన్న ప్రధాన డ్రెయినేజీల్లో కూలీలు పూడికతీత పనులు ప్రారంభించారు.

కూలీల రక్షణ మరచిన గుత్తేదారులు...

పూడికతీత పనులకు కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారులు డ్రెయినేజీల్లో పూడికతీస్తున్న కూలీలకు (సేఫ్టీ మెథడ్స్) చేతుల గ్లౌజులు, కాళ్లకు బూట్లు, ముక్కుకు మాస్కులు తదితర ఆరోగ్యకరమైన పరికరాలు అందించకపోవడంతో కూలీలు పొట్టకూటి కోసం రోజంతా ఏళ్ల తరబడి నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించడంతో పాటు కాలువలో పేరుకుపోయిన షిల్ట్ తొలగించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా కాలువ తీత పనులను ప్రారంభించిన మున్సిపల్ అధికారులు కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య రక్షణ పరికరాలు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.



ఎటువంటి రక్షణ లేకుండా కాలువల్లో పూడిక తీస్తున్న కూలీలు

గంగన్నపాలెంలో మెగా వైద్య శిబిరం

150 మందికి వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ బొట్ల రఘు ప్రసాద్, తదితరులు

చిలకలూరిపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం గంగన్నపాలెంలో సచివాలయం వద్ద ఆదివారం నరసరావుపేట తేజ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎముకలు, కీళ్లు, నరాలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు సంబంధించి శిబిరంలో డాక్టర్లు బొట్ల రఘు ప్రసాద్, బొట్ల పార్వతి, బొట్ల రంగ తేజ, కర్నాటి శ్రావణి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా నిర్వహించారు. హాజరైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రెసిడెంట్ జి మోహన్ రాధిక, ఆశా వర్కర్లు చిన్నమ్మాయి, కరుణ, గ్రామానికి చెందిన విజయభాస్కర్, సామినేని వెంకటేశ్వర్లు, పామూరి రామాంజనేయులు, మామిళ్ళపల్లి చందు పాల్గొనగా చిలకలూరిపేటకు చెందిన పూసల శ్రీనివాసరావు ముత్తినేని వెంకటేశ్వర్లు ఉచితంగా మందులను సమకూర్చారు.

కారు ఢీకొని పాదచారుడు మృతి

దాచేపల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వేగంగా ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కగా నడుస్తున్న పాదచారుడిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున దాచేపల్లిలోని గ్రోమోరు సమీపంలో జరిగింది. మృతుడు దాచేపల్లిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కొమ్ము విజయ్‌కుమార్ (63)గా గుర్తించారు. మృతునికి భార్య విమల ఉన్నారు. మృతుడు తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. దాచేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మునగోడులో చోరీ

అమరావతి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి) మండలంలోని మునగోడులో ఓ ఇంటిలో చోరీ జరిగింది. మునుగోడుకు చెందిన పి.నాగేంద్రమ్మ వారం రోజుల క్రితం ఇంటికి తాళంవేసి కుటుంబ సభ్యులతో వేరే గ్రామం వెళ్లింది. శనివారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చింది. ఇంటిలో ఉన్న బీరువా తెరిచి అందులోని దుస్తులు బయటపడవేసి ఉండటంతో పరిశీలించి దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటిలో ఉన్న రూ.10వేల నగదు, 4గ్రాముల బంగారం అపహరించుకుపోయారని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి విడదల రజిని

4న వెన్నుపోటు దినం

చిలకలూరిపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 4న వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి విడదల రజిని ఆదివారం తెలిపారు. ఆ రోజున చిలకలూరిపేట పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందచేస్తామని ఆమె తెలిపారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగట్టేందుకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పొగాకు తాళ్ళను ఆర బెడుతున్న కుటుంబ సభ్యులు

బర్లీ పొగాకు రైతుల కష్టాలు తీరేదెన్నడో?

నాదెండ్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): బర్లీ పొగాను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావటం లేదు. ఒక వేళ వ్యాపారులు వచ్చినా క్వింటా రూ.3వేలకు ఇస్తారా? రూ 4వేలకు ఇస్తారా? అంటూ బేరాలు చేస్తున్నారు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పొగాకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఇంటి లోగిళ్ళల్లో పెట్టుకొనేందుకు జాగ లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పొలాల్లోనే మండెలు వేసి పొగాకుపై రైతులు పరదాలు కప్పుతున్నారు. ఒకవైపు వర్షంతో పొగాకు దెబ్బతింటుందని భార్య, బిడ్డలతో సహా వచ్చి పొగాకు తాళ్ళను ఆర బెట్టుకుంటున్నారు. నాణ్యత కోల్పోతే అసలు కొనే వారే ఉండరని రైతు వాసిమళ్ళ వంశీ ఆవేదన వ్యక్త చేశారు. మరి ఈ పొగాకు రైతు కష్టం ఎప్పుడు తీరుతుందోనని పలువురు రైతులు వాపోతున్నారు.